
నల్లగొండ
# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 28, అక్టోబర్ 2025 | 16 పేజీలు



2 లో..

# చివరిగింజ వరకూ.. కొనుగోలు చేస్తాం

## రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### రైతులు ఎటువంటి ఆందోళనలకూ గురికావద్దు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజవరకు ధాన్యం, పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డివెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లోధాన్యం కొనుగోలు,పత్తి కొనుగోలు కేంద్రాపై సమీక్ష సమావేశంలో భువనగిరి ఎం. పిచామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లాకలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపుకలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ భాస్కర్ రావు, ఏ.సి. పి రాహుల్ రెడ్డి,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా లో 329 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, జిల్లా లో సుమారు 3.లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కోసంఅంచనా వేయడం జరిగిందని, అలాగే పత్తికూడా 90 లక్షల క్వింటాల పత్తి వస్తుందనిఅంచనా వేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ఇప్పటి వరకు ఎంతమేరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందనిసంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలోరైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తెచ్చిన వెంటనే కాంటావేసిమిల్లులకు తరలించాలన్నారు.ప్రభుత్వం తరఫు నుండి టార్పలిన్ ఇవ్వడంజరిగిందని

# దుకాణాల కేటాయింపునకు లక్కీడ్రా

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)** రెండు సంవత్సరాల కాల పరిమితికి మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. 2025, 27 సంవత్సరానికి గాను ప్రభుత్వం సెప్టెంబర్‌లో ప్రక్రియను ప్రారంభించింది. సెప్టెంబర్ 26న టెండర్ నోటిఫికేషన్, దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. అక్టోబర్ 23 వరకు దరఖాస్తులను స్వీకరించారు. సూర్యాపేట జిల్లాలో 93 మద్యం దుకాణాలకు గాను 2,771 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో 154







2వ పేజీలో..

- పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక
- కలెక్టర్ల ఆధ్వర్యంలో లక్కీడ్రా
- సూర్యాపేట జిల్లాలో 93, నల్లగొండ జిల్లాలో 154, యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలు
- నిర్ణయించిన రిజర్వేషన్ల ప్రకారం దుకాణాల కేటాయింపు
- డిసెంబర్ 1 నుండి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం



2 లో..

# కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి



- పనితీరులో ప్రత్యేకత
- వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం
- విద్యార్థుల జీవితాల్లో వెలుగులు
- పరిపాలనలో పరుగులు
- యాదాద్రిలో ఆధ్యాత్మిక సోబబులు
- అక్రమార్కులకు ,అవినీతిపరుల పట్ల సింహ స్వప్నం

# పనిమంతుడు అనిపించుకున్న.. హనుమంతుడు

## పరిపాలన అధికారిగా ఏడాది పూర్తి చేసుకున్న కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త** పనిమంతుడిగా పేరుగాంచిన జిల్లా కలెక్టర్ హనుమంతుడు యాదాద్రి భువనగిరి జిల్లాకు పరిపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నారు. ఈ ఏడాదిలో ఆయన చూపిన పరిపాలన చాతుర్యం, సృజనాత్మక ఆలోచనలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చూపిన చొరవ ఆయనను జిల్లా ప్రజలకు మరింత చేరువ

2 లో..

# పనిమంతుడు అనిపించుకున్న హనుమంతుడు

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. కలెక్టర్గా ఏడాది కాలంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో తనదైన ముద్రవేశారు .ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందుబాటులో చేర్చేలా కార్యాచరణ రూపొందించడంతోపాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తూ పరిపాలన దక్షత చాటుకున్నారు పారదర్శకమైన పాలనకు పెద్దపీట వేసి అవినీతి అక్రమార్కుల పట్ల సింహ స్వప్నంగా నిలిచారు. అణగారిన వర్గాలకు సంక్షేమ పథకాలను ,విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు విన్నుతనమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు..ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీగా...సేవలు అందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం హనుమంత రావు,నేటికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ..

**పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా,....**

విద్యా, వైద్యం, సంక్షేమం, జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే... ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్థవం తమైన పాలనను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లాలో అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ... లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యా, వైద్య, ఇందిరమ్మ ఇండ్లు, అమ్మకు భరోసా, పల్లె నిద్ర,హాస్టల్ నిద్ర, ప్రజా వాణి,ఉద్యోగ వాణి, వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ....**

జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... రాత్రి బసలు చేస్తూ...పాఠాలు బోధిస్తూ... విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు . లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.

# కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో!!వరి ధాన్యం,పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మొదటి సోమవారం సందర్భంగా గోదావరి స్నానానికి పోటెత్తిన భక్తులు

## భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు

## కన్నులవిందుగా గోదావరి నదీ హారతి

## తన్మయత్వంతో పులకరించిన భక్తజనం

# భద్రాద్రిలో కార్తీక శోభ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో కార్తీక శోభ సంతరించుకుంది. మహేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయాన్నే పవిత్ర గోదావరి పుణ్య స్నానాన్ని ఆచరించారు. కార్తీక దీపాలను వెలిగిం చారు. సమీప శైవక్షేత్రాల వద్ద భక్తజనం బారులు తీరారు. పూజలు అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఉపవాస దీక్షలను ఆచ రించారు. ప్రధానంగా భద్రాచలం శ్రీసీతారా మచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు. స్వామి వారు భక్తులకు భస్మాసురుడి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అర్చకస్వాములు విభూతితో భస్మా భిషేకం, తదితర పూజా కార్యక్రమాలను చేప ట్టారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్ కుమార్ స్వామి వారిని దర్శించి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం భక్తులతో కలిసి కార్తీక దీపాలను వెలిగించారు. "మహిళా భక్తులు శివలింగం ఆకారంలో దీప ప్రమిదలను అమర్చిన తీరు మరింత ఆకట్టుకుంది." అదేవిదంగా ఆకాశ దీపో త్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. సన్యాసిశర్మ కార్తీక పురాణ ప్రవచనం చేసి లలితా సహస్ర నామా లను పఠిం పజేశారు. పట్టణ పట్టణ వాసులు శ్రద్ధగా ఆల కించారు.కన్ను ల విందు గా గోదావరి నదీ హారతికార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరిం చుకుని భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతి కార్యక్ర మాన్ని అర్చకస్వాములు అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. సాయంత్రం దేవస్థాన యంత్రాంగం వేదమంత్రాలు, మంగళవాయి ద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రో చ్ఛరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. ఇంకో రెండు.మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం విషయంలోజాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఎవరుఆందోళన చెందాల్సి న అవసరం లేదని,కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యాన్నితేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతంవచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటి కపుడునైట్ కూడా హమాలీ లతో పని చేయించితూకం వేసి లారీ లో లోడ్ చేసి సంబంధిమిల్లుల కు పంపించాలి అన్నారు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. కొనుగోలుకేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలులేదన్నారు. ధాన్యం వచ్చిన వెంటనేరెండు పూటలా లోడింగ్ చేసి ఎప్పుడువచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు.రైతులు టార్పలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మిల్లర్లు ధాన్యం సేకరవిషయంలో ఇబ్బందులు పెడితే కేసులుపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారికృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారినాగిరెడ్డి, జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్హరి కృష్ణా, సివిల్ సప్లై అధికారి రోజా రాణి,వ్యవసాయ అధికారి రమణారెడ్డి సంబంధిఅధికారులు పాల్గొన్నారు.

# దుకాణాల కేటాయింపునకు లక్కీడ్రా

(మొదటి పేజీ తరువాయి..)

మద్యం దుకాణాలకు 4,096 దరఖాస్తులు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలకు 2,776 దరఖాస్తులు వచ్చాయి. సోమవారం సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల్లో లక్కీ డ్రా తీశారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీసి కొత్త మద్యం దుకాణాలను ఎంపిక చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో దుకాణాల ఎంపిక జరిగింది. ఒక్కొక్క షాపుకు లక్కీ డ్రా తీసి దుకాణాల కేటాయింపు చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, నలగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ల ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించారు. దుకాణాల ఎంపిక ప్రక్రియ అంత వీడియోగ్రఫీ ద్వారా రికార్డ్ చేశారు. మద్యం దుకాణాలు ఎవరికైతే కేటాయించారు వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని అధికారులు తెలిపారు. దుకాణాల ఎంపిక అనంతరం నివేదికలను ప్రభుత్వానికి పంపారు. నల్లగొండ జిల్లాలో దరఖాస్తుల ఫీజు రూపంలో 147 కోట్ల 18 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల లో జిహెచ్ఎంసి తర్వాత నల్లగొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందన్నారు. దుకాణాల కేటాయింపులో పలు సామాజిక వర్గాలకు రిజర్వేషన్ అమలు చేశారు. నల్గొండ జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి 34 మద్యం దుకాణాలు, ఎస్సీలకు 14 మద్యం దుకాణాలు, ఎస్టిలకు 4 మద్యం దుకాణాలను, మిగిలినవి ఇతరులకు కేటాయించారు. సూర్యాపేట జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి 27 దుకాణాలు, ఎస్సీలకు 10, ఎస్పీలకు 3 మద్యం దుకాణాలు, మిగిలిన ఇతరులకు కేటాయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా 82 మద్యం దుకాణాలు నిర్ణయించిన రిజర్వేషన్ల ప్రకారము కేటాయించడం జరిగింది. ప్రస్తుతము మద్యం దుకాణాలు నడిపే వారి గడువు నవంబర్ 30న ముగుస్తుంది. డిసెంబర్ 1 నుంచి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నాయి. మద్యం దుకాణాలు పొందినవారు నిర్దేశించిన సమయంలోపు లైసెన్స్ ఫీజు చెల్లించాలని అధికారులు తెలిపారు. దుకాణాల ఎంపిక పారదర్శకంగా జరిగిందని కలెక్టర్లు పేర్కొన్నారు. మరో నెల రోజులు మాత్రమే గడువు ఉండడంతో కొత్తగా మద్యం దుకాణాలు పొందినవారు దుకాణాల ప్రారంభానికి సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు కావలసిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా ద్వారా ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మా నాయక్, సీఐలు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలకు దక్కిన మద్యం దుకాణాలు

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తీసిన మద్యం టెండర్ల డ్రాలో భార్యాభర్తలను అదృష్టం వరించింది. జిల్లాలో 93 దుకాణాలకు సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ డ్రా పద్ధతిలో దుకాణాలను ఎంపిక చేశారు. వీటిలో వేములపల్లి మండలం లక్షీ ్మదేవి గూడెం గ్రామానికి చెందిన ఎలికట్టి భరత్ కు గెజిట్ నెంబర్ 21లో ఆయన భార్య శ్రావణికి గెజిట్ నెంబర్ 13 లో షాపులు దక్కించుకున్నారు. వందల టెండర్లలో భార్యాభర్తలకు షాపులు దక్కడం చర్చనీయాంశమైంది. వారి అదృష్టంగా పేర్కొంటున్నారు.

# కాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులను వ్యవసాయ అధికారుల ద్వారా అంచనా వేసి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ పార్టీ ల ఆధ్వర్యంలో సోమవారం హు జూర్ నగర్ వ్యవసాయశాఖ ఏడి కార్యాల యం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏడీఏకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అకాల వర్షాలతో వరి పంట



ఒరిగిపోయి రైతులు లక్ష లాది రూపాయలు నష్టపోయా రన్నారు. నష్టపోయిన రైతు ల్లో ఎక్కువగా సన్న, చిన్న కారు, కౌలు రైతులు ఉన్నారని వ్యవసా య అధికారులు తక్షణమే క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి వారికి పూర్తి స్థాయిలో నష్టపరి హారం చెల్లించాలని ఎకరాకు 20 వే లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి పంట మొదలు పెట్టిన తొలి నాళ్ల లో యూరియా దొరక్క ఇబ్బందు లు పడ్డ రైతులు నేడు అకాల వర్షం తో తీవ్రంగా నష్ట పోయార ని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యాసంగి బోనస్ రూ 500 లు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాల ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కుల రమే ష్, నాయకులు మామిడి వెంక య్య, సోమగాని కృష్ణ, జడ వెంక న్న,చిన్నగాని సైదులు, బత్తిని మల్లయ్య,,బాలబోయిన సత్య నారాయణ, బత్తిని శ్రీనివాస్, దొంతగాని వెంక టేశ్వర్లు, గుజ్జుల షంబిరెడ్డి, దొంతగాని వెంకటేశ్వ ర్లు, దేవరం శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## తహశీల్దార్ ముందు పేకాట రాయుళ్లు బెండవర్



మునగాల ,అక్టోబర్ 27,ప్రభాతవార్త :

మునగాల తాసిల్దార్ సరిత ముందు పేకాట రాయుళ్ల బెండ్ అవర్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలాను మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామ శివారులో మొత్తం 12 మంది వ్యక్తులు ప్రభుత్వం నిషేధించబడిన బాహర్ అనే పేకాట ఆడుతూ పట్టుబడగా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మళ్ళీ ఇలాంటి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడకుండా తాసిల్దారు ముందు ఇకపై తప్పు చేయమని చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. తిరిగి తప్పు చేస్తే ఐదు లక్షల పుచికత ఒప్పందంతో వదిలిపెట్టినట్లు తెలిపారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ.

త్రిపురారం,అక్టోబర్ 27. ప్రభాతవార్త:.

మండలంలోని నీలాయి గూడెం గ్రామానికి చెందిన ఉమ్మడి శకుంతలమ్మ మెడలోని గొలుసు సోమవారం చోరీకి గురి అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాధితమహిళ తన స్వగ్రామంలోని పొలం వైపు నడుచుకుంటూ వెళుతుండగా మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వెళుతూ త్రిపురారం ఎటు వెళ్ళాలని అడుగుతూ మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న వ్యక్తి ఆమె మెడలోని మూడు తులాల బంగారు నానుతాడు బలవంతంగా లాక్కొళ్ళి అంజనపల్లి వైపు వెళ్లినట్లు తెలిపారు. తెల్ల రంగు చుక్కలు రంగు జీన్స్ ప్యాంట్ వేసుకొని తలకు హెల్మెట్ పెట్టుకున్న వ్యక్తి వాహనాన్ని నడుపుతుండగా లైట్ కలర్ వైట్ షర్ట్ వేసుకొని వెనక కూర్చున్న వ్యక్తి ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు. బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

## ఆటో బోల్తా. పలువురికి గాయాలు:

త్రిపురారం,అక్టోబర్ 27. ప్రభాతవార్త:



పత్తి కూలీల ఆటోను బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో పలువు రికి గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ వద్ద సోమవారం జరిగిన ఈ ఘటనలో కుక్కడం వైపు వెళుతున్న బొలెరో వాహనం హాలియా నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న మిర్యాలగూడ మండలం రాయి ని





పాలెం గ్రామానికి చెందిన ఆటోను ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా పలువురికి గాయాలైనట్లు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అధిక సామర్థంతో కూలీలను, ప్రయాణికులను తరలించి ఆటోలపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. పరిమిత సామర్థంతో, పరిమిత వేగంతోనే వాహనాలను నడపాలన్నారు. నిబంధనలు పాటించని ఆటో తదితర రవాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు.

## భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పూజలు

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జా మున 4 గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు, ద్వార దర్శ నం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, రెంటాల శ్రీనివాసశర్మ లచే భీమలింగేశ్వర స్వామికి మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం భక్తుల గోత్రనామాలతో నిర్వహిం చారు. అనంతరం మంగళ నీరా జనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించా రు. సాయంత్రం వేళ మహిళా భక్తులచే లలిత సహస్ర, శివనా మ నామ స్తోత్రాల పారాయణం గావించారు., అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన అలాగే స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆల యం లో ప్రత్యేక ఏర్పాట్లు చేశా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, గీత మల్లికార్జున్ రావు, కోటా సూర్యప్రకాశావు, ఒరుగంటి నాగేశ్వరరావు, చిన్నం సురేష్ కంచర్ల శ్రీనివాసరెడ్డి, అరవింద రెడ్డి, పొనుగుపాటి అశోక్, శ్రీని వాసరావు క్రాంతి రెడ్డి నరసింహా రావు, మహిళా భక్త బృందం పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్ పోటీల్లో బహుమతి పొందిన అవినాష్, రవీంద్ర

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :



మిర్యాలగూడ పట్టణంలో సమ్మిడి వీరారెడ్డి 90వ జయంతిని పురస్కరించు కుని ఆదివారం నిర్వహించి న ఉమ్మడి నల్గొండ జిల్లా షటిల్ డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పట్టణానికి చెందిన కాలం అవినాష్, కోదాడకు చెంది న డి.రవీం ద్ర ఇద్దరు అత్యుత్త మ ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతిని సాధించారు. ఈ పోటీల్లో భాగంగా వివిధ దశ ల్లో ప్రత్యార్థులను అలవోక గా ఓడి స్తూ ఫైనల్ కు చేరుకున్నారు. ఫైనల్లో వీరు మిర్యాలగూడకు పట్ట ణానికి చెందిన జంటను ఓడించి ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమ తి సాధించిన అవినాష్ ను పట్టణానికి చెందిన పలువు రు క్రీడాకారులు, క్రీడా అభిమాను లు అభినందించారు. భవిష్య త్తులో మరిన్ని పోటీల్లో అత్యుత్త మ ప్రదర్శన తో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీ ల్లోను విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,బ్యాడ్మింటన్ క్లబ్ సభ్యులు చప్పిడి శ్రీనివాస్, సంపత్, జక్కుల కిషోర్, రవి, సురేష్,ధర్మభిక్షం, మైసయ్య తది తరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితునికి 10 ఏళ్ల జైలు

అక్టోబర్ 27 ప్రభాతవార్త తిప్పర్తి

కేసరాజుపల్లి గ్రామానికి చెందిన గొర్ల సైదులు తండ్రి బక్కయ్య, 8 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన ఘటనపై తిప్పర్తి పోలీస్ స్టేషన్లో నిందితుడి పైన ద్రి.వి.62/2019,శి.డి.వి.156/2019 గిర్ర 366(ఏ), 354(బీ) ఐపిసి !! శ్రీ. 9(ఎ) ఆర్/ 10 ర్ న పోక్సో చట్టం2012 క్రింద కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా నేడు గౌరవ తిదిరిు కమ్ శీడి/శిగి కోర్టు !! అత్యాచారం మరియు శివిదిశీవీ కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి,పోక్సో యాక్ట్ క్రింద 5 సంవత్సరాలు మరియు 25 వేల జరిమాన,శ్రీ 366ఏ ఐపిసి క్రింద 5 సంవత్సరం జైలు 25 వేల రూపాయల జరిమాన. మొత్తం కలిపి 10 సంవత్సరాల జైలు 50 వేల రూపాయల జరిమాన మరియు బాధితురాలికి దీశీలితి ద్వారా 5 లక్షల రూపాయలు పరిహారం అందించాలని తీర్పు వెలువడించిందని జిల్లా ఎస్పి గారు తెలిపారు.ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మధు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన కె.శివరాం రెడ్డి, నల్గొండ దీశీశి, సిఐ కొండల్ రెడ్డి శాలిగౌరారం,ఎస్. ఐ శంకర్ తిప్పర్తి పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్,దిదీవీ కిరణ్ కుమార్,శీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన,లైజెన్ అధికారులు శ.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ చెందిన చెక్క రమేష్ (37) ఈనెల 13న పాముకాటుకు గురై మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న వ్యవసాయ పనుల నిమిత్తం చెక్క రమేష్ పొలం పనులు చేస్తుండగా పాముకాటుకు గురై హయత్ నగర్ లోని సన్రైజ్ హాస్పిటల్ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో గాంధీ హాస్పటలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు, మృతుడి సోదరుడు చెక్క మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది.

## ముక్తాపూర్ లో గంజాయి పట్టివేత

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 27, ప్రభాతవార్త:

మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన మునుకుంట్ల శివకుమార్ ఆదివారం రోజున తన మిత్రుడైన రామావత్ భానుతో కలిసి బీదర్ లోని తన స్నేహితుడైన సికిందర్ వద్ద రైలో వెళ్లి 80 గ్రాముల గంజాయి తీసుకొని రాత్రి సమయములో భువనగిరి నుంచి తన యాక్టివా బైక్ పై సొంత గ్రామానికి సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు గంజాయి తాగడానికి మునుకుంట్ల శివకుమార్ తన యాక్టివా వాహనం సీటు కింద డిక్కీలో పెట్టుకొని వెళ్తున్నాడు పూర్తి సమాచారం మేరకు10: 30 నిమిషాలకు మునుకుంట్ల శివకుమార్ వ్యక్తిని ముక్తాపూర్ లో పట్టుబడి కేసు నమోదు చేసినట్లుగా స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి తెలిపారు.

## బాలుడు పై కుక్కల దాడి తీవ్ర గాయాలు

భువనగిరి రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త :

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో కుక్కలు దాడి చేయడంతో సురపంగ ఐలయ్య కుమారుడు భరత్ కుమార్ సోమవారం పాఠశాల వద్ద ఆడుతుండగా కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గ్రామంలో గత సంవత్సర కాలం నుండి కుక్కల, కోతుల బెడద తీవ్రంగా ఉన్నదని ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతుండడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ కి విన్నవించుకున్నప్పటికీ పట్టింపు లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి ప్రజా సమస్యలు పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

నడిగూడెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

కళాశాలలో నమోదైన ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యేలా అధ్యాపకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ భీమ్ సింగ్ అన్నారు. సోమవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం జరిగిన లెక్చరర్స్, విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 1 నుంచి 90 రోజుల కార్యచరణ ప్రణాళికను ప్రతి అధ్యాపకుడు అనుసరిస్తూ విద్యార్థులను పూర్తిస్థాయిలో వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలన్నారు .వివిధ పోటీ పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు ఇంటర్ బోర్డు కమిషనర్ ప్రత్యేక చొరవతో డిజిటల్ తరగతులు కళాశాలలో త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. కళాశాలలో ఉదయం సాయంత్రం వేళలో తప్పనిసరిగా అధ్యయన తరగతులు



నిర్వహించాలన్నారు. కళాశాలకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలకు వచ్చేలా చూడాలన్నారు. 75!! హాజరు ఉంటేనే వార్షిక పరీక్షలకు ఫీజు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాల్సి న బాధ్యత లెక్చరర్లదేనని అన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు మంచి ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. నడిగూడెం కళాశాలలో విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించేందుకు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్స రంలో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను నమోదు చేసేందుకు మీ మండలాల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులు కోర్సులు ఉపయోగాలను అధ్యాపకులు విద్యార్థులకు వివరించి కళాశాలలో నమోదయ్యేలా చూడాలన్నారు. ప్రతి అధ్యాపకునికి ఒక ఉన్నత పాఠశాలను అప్పగించాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ అధ్యాపకులు జాన్ పాషా శ్రీధర్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి బోర్డు సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలని అధ్యాపకులను ఆదేశించారు.




## భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు



నడిగూడెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలలో పలు ఆలయాల్లో సోమవారం కార్తీక మాస పూజలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభమైన తర్వాత మొదటి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలలో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మలు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. వేకువజామున తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. నడిగూడెం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, బృందావనపురం తదితర గ్రామాలలోని దేవాలయాలలో భక్తులు పోటెత్తారు. శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. పంచామృతాలతో అభిషేకాలను చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని కృప పాత్రలయ్యారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ఘన సన్మానం

నడిగూడెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన, నడిగూడెం మండలం రామాపురం కు చెందిన , ఏనుగుల వీరాంజనేయులు ను గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆ సంఘం అధ్యక్షులు సంఘానీ రజినీకాంత్ ,తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, నల్గొండ జిల్లా అధ్యక్షులు తూ టి జనార్దన్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పనింద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి. బుక్క రాంబాబు తదితరులు సన్మానించి మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

మునగాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త



:మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, దానితోపాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవ్ చేసే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి

### వేగంగా ఢీ కొట్టిన కారు నాలుగు గొర్రెలు మృతి.

...ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 27



ఈరోజు సోమవారం ఉదయం 10:30 గంటలకు చీకటి గూడెం గ్రామ శివారులో గల పెట్రోల్ పంపు దగ్గర విజయవాడ వైపున నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న గిజీ 29 బి 0666 నంబర్ గల కియా కారు అతివేగంగా ఢీకొట్టడం వలన గొర్రెల కాపరి, అగు బయ్య పాపయ్య తండ్రి అయిలయ్య వయస్సు 57 సంవత్స రాలు కులం యాదవ్, నివాసం మిడతనపల్లి గ్రామం ఆత్మకూరు ఎస్ మండలం, సూర్యాపేట జిల్లా అను అతనికి అతి వేగంగా కారు ఢీకొట్టడంతో నాలుగు గొర్రెలు మృతిచెందినాయి, భయ్యా పాపయ్య సంఘటన స్థలంలో దుర్మరణం చెందినాడు. మృతుని కొడుకు అయినటువంటి భయ్య మధు. కేతేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినాడు, కేతేపల్లి ఎస్సై ఉప్పల సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినారు.

## కలవర పెడుతున్న రోడ్డు ప్రమాదాలు

కోదాడ టౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త

:కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సంవత్సరం జనవరి నుండి సెప్టెంబర్ వరకు 35 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా 11 మంది మృతి చెందడంతో పాటు 44 మంది క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమాదాలలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై 12 ప్రమాదాలు చోటు చేసుకోగా బాలాజీ నగర్, గుడిబండ రోడ్, ఖమ్మం రోడ్డు తదితర రోడ్లపై 23 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి .ఈ రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పోలీసు సిబ్బంది సైతం మృతి చెందిన సంఘటన పట్టణ శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదాలలో అధిక శాతం యువత ఉండటం పలువురిని ఆందోళన కలిగిస్తుంది. అధిక శాతం ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు గురికావడం పట్ల పలువుని ఆందోళన గురిచేస్తుంది. ఈ ప్రమాదాలు ప్రధానంగా రాత్రి వేళలో చోటు చేసుకోవడం ఆందోళన కల్పిస్తుంది కోదాడ పట్టణంలో అర్ధరాత్రి సైతం బెల్ట్ షాపులలో మద్యం సులభంగా లభించడంతో మద్యం మత్తులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. వీటికి తోడు పట్టణ శివారు ప్రాంతాలలో నిర్వహించబడుతున్న దాబాలు అర్ధరాత్రి దాటిన అనంతరం కూడా తమ వ్యాపారాలు నిర్వహించడంతో యువత వివిధ వేడుకల పేరుతో మద్యం సేవించడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ పోలీసులు ప్రధాన రహదారిపై విధులు నిర్వహిస్తూ శివారు ప్రాంతాలలో నిఘ లేకపోవడంతో మద్యం మత్తులో పలువులు ఘర్షణలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో అనవసరంగా రాత్రి వేళలో సంచరిస్తున్న వ్యక్తులపై నిఘా పెంచి చర్యలు తీసుకున్నట్లయితే ప్రమాదాల సంఖ్యను నివారించడంతోపాటు విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంద ని పలువులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తాత్కాలిక అప్రోచ్ రోడ్డు పై వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

మునగాల ,అక్టోబర్ 27, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నేలమర్రి నుంచి మాధవరం మధ్యలో ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కాంట్రాక్ట్ జాప్యం వలన వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు. సోమవారం నేలమర్రి మాధవరం గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పనుల కు తాత్కాలిక అప్రోచ్ రోడ్డు సక్రమంగా లేకపోవడం మరమతులు సరిగా చేయకపోవడం తో వాహనాలు దిగబడు తున్నాయని ద్విచక్ర వాహనాలు జారిపడి దెబ్బలు తగులుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారుల వెంటనే స్పందించి కాంట్రాక్టర్ స్పందించి అప్రోచ్ రోడ్డును సరి అయిన విధంగా చూడాలని, బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక అప్రోచ్ రోడ్డుకు గుణలు ఏర్పాటు నీటి వరద పోయే విధంగా ఏర్పాటు చేసి ప్రజలకు చూడాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరినారు.

## అధికారుల క్షేత్ర పర్యటన



నడిగూడెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

మండలంలోని ఈకే పేట, చాకిరాల గ్రామాల్లో సోమవారం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో క్షేత్ర డే నిర్వహించారు. నాణ్యమైన విత్తన పథకం లో భాగంగా ఈ డేను నిర్వహించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు నాణ్యమైన విత్తనాల వినియోగము తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్, సిబ్బంది పిచ్చయ్య, ఉప్పయ్య, రేణుక, గాయత్రి రైతులు నరసింహారావు, ప్రవీణ్, బాబు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

నడిగూడెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

:మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్యాసింజర్స్ ని ఎక్కిస్తే తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వేలాది రూపాయలు వెచ్చించి వాహనాలను కొనడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు.

## కాంగ్రెస్ లో చేరిక

చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రాత్రి రాష్ట్ర డైయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సాగర్ల భిక్షంతో పాటు జాల గోపాల్, జాల మల్లేష్, మాదగోని నాగయ్య, మాదగోని లింగస్వామిలకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యకర్తలకు తాను అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# జిల్లాలో మరోసారి బయటపడ్డ శిశు విక్రయాల జోరు...

**తిరుమలగిరి సాగర్ అక్టోబర్ 27:ప్రభాతవార్త :**

చెల్లిని అమ్మొద్దు అంటూ తల్లి కాళ్ళ మీద పడ్డ ఇద్దరు అమ్మాయిలు గిరిజన తండాలే టార్గెట్ గా దళారుల దందాఆడపిల్ల పుట్టిందనే వివక్ష, పేదల ఆర్థిక అవసరాలను క్యాష్ చేసుకుంటున్న ముఠానల్గొండ జిల్లా నుంచి ఏపీ గుంటూరు ప్రాంతానికి గుట్టు చప్పుడు కాకుండా శిశు విక్రయిస్తుండగాతాజాగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని ఎల్లాపురం తండా కి చెందిన కొర్ర బాబు పార్వతి దంపతులకు నాలుగురు ఆడపిల్లల సంతానం మూడో సంతానం కూడా ఆడపిల్ల పుట్టడంతో



ఐదు సంవత్సరాల క్రితమే విక్రయించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయ్ నాలుగో సంతానం కూడా గుంటూరు కి చెందిన శిశు విక్రయ ముఠా కి విక్ర ఇస్తుండగా ఇద్దరు అమ్మాయి లు చెల్లెను అమ్మొద్దు అని తల్లి కాళ్ళ మీద పడి ప్రాధేయపడిన కన్నా పేగు బంధాన్ని కాదనుకుంది. కడుపు తీపిని మరిచి కన్న బిడ్డను అమ్మే సుకున్న కసాయి తల్లి తండ్రి. నల్లగొండ పట్టణానికి బ్రతుకు దెరువు రిత్య వలస వెళ్లిన వీరు చిన్నారుల తల్లి ఊరు అయినా పెద్దవూర మండలం ఊరబావి తండా కు సమీపంలో పొట్టిచెలామ దగ్గర రెండు రోజుల క్రితం మూడు లక్షల రూపాయలకుచిన్నారులను దళారుల ద్వారా గుంటూరు జిల్లాకు చెందిన వారికి అమ్మిన తల్లి తండ్రి

# దొంగలను పట్టుకున్న పోలీసులు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 27**

దొంగతనం జరిగిన సొమ్ము దొరకడం చాలా అరుదు. అటువంటిది తమ ఇంటి నుండి దొంగిలించబడిన బంగారు వెండి ఆభరణాలను పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించి తమ సొమ్మును తమకు తిరిగి అందించినందుకు బాధితులు ఎంతో సంతోషంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాలలోకి వెళ్ళగా మండలంలోని నార్కెట్పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి గాలి యాదయ్య నివాసంలో ఇటీవలి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి నీ లూటీ చేశారు. సుమారు 22



తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి ఆభరణాలను దొంగిలించారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దొంగిలించబడిన మొత్తం బంగారు,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కోర్టు ద్వారా తిరిగి యాదయ్యకు అప్పగించారు. తమ సొమ్మును తిరిగి ఇప్పించినందుకు గాను యాదయ్య పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నార్కెట్పల్లి పోలీస్ పోలీస్ స్టేషన్లో నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, నార్కెట్పల్లి సిఐ నాగరాజు, స్థానిక ఎస్సై డి క్రాంతి కుమార్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.తమ విలువైన ఆస్తిని తిరిగి అందించినందుకు గాను పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా: రిక్కల కొండారెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 27:**

అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి అన్నారు. సోమవారం ఆలయంలో దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ గా రిక్కల కొండారెడ్డి, ధర్మకర్తలుగా ఎడవల్లి సునీత రాంబాబు, చిన్నబోయిన శ్రీనివాస్, దుండిగల నరసింహ, కొండోజు సైదాచారి, జానపాటి వెంకన్న యాదవ్, రమావత్ పాండు నాయక్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ రిక్కల కొండారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ద్వారా దేవాలయ అభివృద్ధి కొరకు కోటి 20 లక్షల రూపాయలు గ్రాంట్ సాంక్షన్ చేయించామని, దేవాలయ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మల శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి. జ్యోతి ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్..




**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 27**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ట్రిపుల్ ఈ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు ఓరెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఏ కోర్సు విధివిధానాలు తో కూడిన సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు తెలియపరచి అనంతరం వారితో చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్జంక్ట్ ప్రొఫెసర్ సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విభాగ అధిపతి డా ఎం జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా సిహెచ్ సుధారాణి, డా సంధ్యారాణి, డా వై ప్రశాంతి, డా జె సురేష్ రెడ్డి, డా హరీష్ కుమార్.. తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## హాజరు, ఉత్తీర్ణత శాతం, పెంపుకు కృషి చేయాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 27**



ఇంటర్మీడియట్ విద్యార్థుల యొక్క ఎస్ ఆర్ ఎస్ హాజరు శాతాన్ని, వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్యార్థులని సంసిద్ధులను చేయాలని ఇంటర్ బోర్డ్ అధికారి సూచించారు. సోమవారం స్థానిక పభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి మరియు డిప్యూటి సెక్రెటరీ భీమ్ సింగ్ పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్, అధ్యాపకులతో మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల యొక్క ఎఫ్ ఆర్ ఎస్ హాజరు శాతం 28!! నుంచి 31!! పెంపు మరియు ఉత్తీర్ణత పెంచే విషయం పై అధ్యాపకులకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ కళాశాల చదువుతూ రాబోయే ప్రవేశ పరీక్షలు ఐఐటీ జేఈఈ, ఈప్సెట్ , నీట్ పరీక్షలకు ప్రభుత్వం అందజేస్తున్న ఆన్లైన్ తరగతులను ఉపయోగించి మంచి ర్యాంకు సాధించాలి అని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అదేశాల మేరకు చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళాబృందం ఖమిషన్ త్రిపుల్ఆర్ఖ పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కళాబృందం సభ్యులు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా నియమ నిబంధనలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 హెల్ప్లైన్ను సంప్రదించాలని సూచించారు. అలాగే మానవ అక్రమ రవాణా, బెట్టింగ్ యాప్ల ద్వారా జరుగుతున్న మోసాలు మొదలైన అంశాలపై కూడా ప్రజలకు వివరణ ఇచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని సూచించారు. అత్యాశకు సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనదారులు తప్పకుండా తమ వెంట వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలని, అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, త్రిబుల్ రైడింగ్ చేయటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ ఏ. వెంకటయ్య, ఏఎస్ఐ డీటీఆర్బీ ( రోడ్ సేఫ్టీ) సత్యనారాయణ, పీఎచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహా, గ్రామస్తులు, యువత, డ్రైవర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు



**నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్27**

మండలంలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పోలె డేవిడ్ తో పాటు మరి కొంతమంది సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలోబిఆర్ స్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలె డేవిడ్ ముదిగొండ నాగయ్య, చింతమల్ల పాండురంగయ్య, చల్ల బాలకృష్ణ యాదవ్, వీసాల గోవర్ధన్, పోలే ఇసాక్, సుదర్శన్, ముదిగొండ రాంబాబు,పేరుమాల్ల ఏడుకొండలు, శ్రీనివాస్, ముదిగొండ్ల మారయ్య పోలిపల్లి ప్రసాదు, పోలిపల్లి మోష, పెద్దపూడి సామెల్, ముదిగొండ హరిచంద్ర ముదిగండ్ల వెంకటయ్య,పోలె చంద్రశేఖర్, ముదిగొండ రవి, ముదిగొండలో ఎల్లయ్య, శేఖర్, పోలే విజయ్ టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల మాజీ సహకార సంఘం చైర్మన్ పసుపులేటి సైదయ్యానాయుడు, హాలియా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం

**మఠంపల్లి. అక్టోబర్ 27 ప్రభాతవార్త.**

కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను అన్నారు సోమవారం పార్టీ కార్యాలయంలో సిఐటియు మండల మహాసభ జరిగింది .మండల సిఐటియు నూతన కన్వీనర్ గా భూక్య సాంబయ్య నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మరో 19 మంది సభ్యులతో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు అమరారపు కోటేశ్వరి రైతు సంఘం నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య పాండు నాయక్ కార్యదర్శి మాలోతు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తా

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మోట కొండూరు ,అక్టోబర్ 27 ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో నిరంతరం పాలు పంచుకుంటానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . సోమవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో 10 కోట్ల రూపాయలు వ్యయంతో తహసీల్దార్, యం పి డి ఓ, పోలీస్ భవనాలకు చేశారు.సోమవారం మోటకొండూర్ మండలంలో వివిధ పనులకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మోటకొండూర్ మండలంలో నూతన భవనాల శంకుస్థాపనలే కాకుండా దాదాపు 250 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు కూడా మంజూరు చేయడం జరిగిందని టెండర్లకు కూడా పిలవడం జరిగిందన్నా రు.మోటకొండూర్ మండలానికి వివిధ గ్రామాల నుండి డబుల్ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నా రు. కొలనుపాక బ్రిడ్జి పనులు కూడా మొదలు అయ్యాయన్నారు. చెరువులు నింపేందుకు కాంట్రాక్టర్లు మధ్యలో వదిలి పెట్టి పోతే ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మిషన్ లు పెట్టించి 90 చెరువులు నింపి రైతులకు సాగు నీరు అందించిన ఘనత బీర్ల ఐలయ్యకే దక్కుతుందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్ల వచ్చే విధంగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రజాపాలనలో బాగంగా ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారునికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక 10 లక్షలకు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలందరూ కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని గ్రామాల్లో గూడాలు ఉంటాయి ని,అక్కడ డీలర్లు ఉండరు కాబట్టి సిబ్బంది ద్వారా వాళ్ళకి సన్న బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు సౌకర్యం, పి. ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకులు తదితర ప్రభుత్వ సంక్షేమ



పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆలేరు నియోజక వర్గం అభివృద్ధిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు ఎం. పి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...గత 10 సంవత్సరాలుగా కొత్త జిల్లాల కొత్త మండలాలు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కానీ ప్రజలకు మండలాల్లో ఏ సమస్య వచ్చిన అధికారులు ఉండి పరిష్కరించాలంటే భవనాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారన్నా రు. జిల్లా కలెక్టర్ వేకప్ కాల్ లో బాగంగా పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్ళి విద్యపై ప్రత్యేక చొరవ చూపారన్నారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....60 ఏళ్ల పోరాటం తెలంగాణ కోసం నీళ్ళు, నియామకాలు, నిధులు, కొరకు రాష్ట్రాల విభజన చేయడం జరిగింది.గత ప్రభుత్వం 10 సంవత్సరం లో చేయని అభివృద్ధి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరం లో చేశామన్నారు. గత ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేసింది కానీ అధికారులు అక్కడ ఉండి పరిష్కరించడానికి భవనాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి గొప్ప ఆలోచన చేసి ప్రజా పాలన వచ్చిన తర్వాత 10 కోట్లతో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ నూతన భవనాలకు శంకుస్థాపనలు చేపట్టడం జరిగింది. వచ్చే ఏడాది లోపు మోట కొండూరు మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు, పిఏసిఎస్ బ్యాంకు ఏర్పాటు కొరకు మంత్రిని కోరారు. మోటకొండూర్ మండలంలో రోడ్లు గుంతల మయంగా మారిందని మంత్రికి తెలుపగా డబుల్ రోడ్ మంజూరు



చేయించి ఇవాళ శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కువగా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలోనే 350 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇప్పుడు మరో 50 ఇండ్ల పత్రాలు లబ్ధిదారులకు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కొత్తగా పెళ్ళయిన, పిల్లలను రేషన్ కార్డులో చేర్పించాలన్న, ఆరోగ్యశ్రీ ఉపయోగించుకోవాలన్న రేషన్ కార్డు ప్రతి పేదవారికి అవసరమని ప్రజా ప్రభుత్వం ఆలోచించి ప్రతి పేదవారికి రేషన్ కార్డు ఇవ్వాలనే సంకల్పనతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలన్నదే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకం బియ్యంకు బోనస్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేపడుతున్నామన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యతమిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి గారి ఆలోచన అని గుణంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆలేరు ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... మోటకొండూర్ మండలానికి తాసిల్దార్ , ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ నూతన భవనాల ఏర్పాటుకు 10 కోట్లు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు భవనాలు లేక అధికారులు ఇబ్బంది పడుతున్నారని కొత్త భవనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సమస్యలు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు మంత్రి సూచనల మేరకు నూతన భవనాలు 6 నెలల్లో పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో జిల్లా ప్రథమ స్థానంలో అన్నారు. లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడంలో కూడా యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలో ముందుందన్నారు. జిల్లాలో రోడ్ల మరమ్మత్తుల సమస్యల కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మోట మండలంలో డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మహిళలకు 36 కోట్లు బ్యాంకు లింకేజి ద్వారా ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.అనంతరం మోటకొండూరు మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందజేశారు.తదుపరి మోటకొండూర్ మహిళ సంఘాలకు మహిళ సమైక్య ద్వారా 13.73 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదగా అందజేశారు.కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, విమల వెంకటేష్, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, పిడి డీఆర్డిఏ నాగిరెడ్డి, పిడి హౌసింగ్ విజయ సింగ్, ఎమ్మార్వో , నాగ దివ్య, ,, హౌసింగ్ పిడి విజయ్ సింగ్ ,ఆర్ అండ్ బి ఎస్ సి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి , డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆలేరు మోత్కూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విమల ,మాజీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ రంగయ్య ,ఎంపీడీవో ఇందిరా ,తహసీల్దార్ నాగా దివ్య కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ,నాయకులు బీర్ల శంకర్, కొంతం మోహన్ రెడ్డి, సిరబోయిన మల్లేష్ యాదవ్, భాస్కరుని రఘునాథరాజు, భూమండ శ్రీనివాస్ నెమ్మాని సుబ్రహ్మణ్యం బాల్ద వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒకే ఊరిలో 30 బెల్ట్ షాపులు

రాజాపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

మండలంలోని పొట్టిమర్రి అరుణాచల వైన్స్ పరిధిలో ఉన్న రఘునాథపురం గ్రామంలో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఆ ఒక్క ఊరిలోనే 30 పైగా బెల్టు షాపులు ఉండడం విశేషం. ఆ గ్రామానికి మద్యమంతా పొట్టి మర్రి చౌరస్తా వద్ద ఉన్న అరుణా చల వైన్స్ నుంచే సరఫరా జరుగుతుంది. మద్యం అందుబాటులో ఉండడం తో యువత తాగుడుకు బానిసై పెడదారి పడుతున్నారు. గ్రామస్తులు సైతం పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు విన్నవించుకున్న మామూలు మత్తుల్లో పట్టించుకునే దాఖలాలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పేద మధ్యతరగతి కుటుంబాల్లో తాగుడుకు బానిసై ఆ కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఉదయం లేచి టీ హోటళ్ల తరహా గల్లి గల్లి కి బెల్ట్ షాపులు కొనసాగడం ఎక్సైజ్ అధికారుల నిరక్ష్య ధోరణికి సాక్షాత్తు నిదర్శనం. పొట్టి మరి అరుణాచలం వైన్స్ పక్కనే ఉన్న పర్మిట్ రూమ్ బార్ల తలపించడం విశేషం ఇప్పటికైనా అది ఎక్సైజ్ అధికారులు పట్టించుకోని బెల్ట్ షాపుల నియంత్రించాలని మహిళ సంఘాలు కోరుతున్నారు.

## సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

ఆలేరు, అక్టోబర్ 27,ప్రభాతవార్త:

సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో శ్రీనిధి పత్తి మిల్లులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాలు రూ.8,110 మద్దతు ధర ప్రకటించిం దన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వా రా జిన్నింగ్ మిల్లులు ఎంపిక చేసుకొని బు కింగ్ చేసుకున్న తేది ప్రకారం తేమ శాతం లేకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాల న్నారు. ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, డైరెక్టర్ చిలుక కిష్టయ్య, ఎగ్గిడి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యూత్ నాయకులు ఉట్కూరి సురేష్, సుంకరి విక్రమ్, బండి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, నిర్వాహకులు శ్రీనివాస్, శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ,సత్యనారాయణ స్వామి వ్రతాలు



యాదిగిరిగుట్ట, అక్టోబర్ 27 ప్రభాతవా

మండపంలో అధిక సంఖ్యలో భక్తులు వ్రతాలు



నిర్వహించుకున్నారు.లక్ష్మీ నరసింహుని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే అనుబంధ ఆలయమైన శివాలయంలో పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేసుకున్నారు ...పుష్కరిణి లో పుణ్య స్నానాలు చేసుకొని,కార్తీక దీపారాధనలు చేసి

## ఓటర్ జాబితా పై బిఎల్ఓలతో అవగాహన సదస్సు



తుర్కపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవా

తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ జాబితా పై బిఎల్ఓ లతో సమీక్ష సమావేశాన్ని తహసిల్దార్ దేశ్యా నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2002లో ఉన్న ఓటర్ లిస్టును పరిశీలించి 2025లో ఉన్న ఓటర్ లిస్ట్ తో మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, కంప్యూటర్ ఆపరేటర్ దినేష్, బి ఎల్ ఓ లు పుట్ట సునీత, నారా భాగ్య ,స్వప్న, శంకరమ్మ, లక్ష్మీ , శ్యామల, ఉమా, మాధురి, సంపత్ కుమారి, రాణి, రమాదేవి, మంజుల, యాదగిరి, బాలమణి, సంతోష ,సులోచన, తదితరులు పాల్గొన్నారు

## వట్టిమర్తి రైతుల వరి ధాన్యాన్ని ఎంఎస్‌పీకి కొనుగోలు చేయాలి!!

చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని స్థానిక రైస్ మిల్లులు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ సోమవారం నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా వరి ధాన్యం పూర్తిగా తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. గ్రామ పరిధిలోని రైస్ మిల్లులు స్థానిక రైతుల నుండి ధాన్యాన్ని కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి.

*.ప్రభాత వార్త నకిరేకల్ అక్టోబర్ 27*

ఈరోజు నకరేకల్ మండలంలో పత్తి చేనుల పరిశీలన తెలంగాణ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర మహిళ కన్వీనర్ కందాల ప్రమీలమాట్లాడుతూఇటీవల కేంద్రం తీసుకువచ్చిన కాపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలంటే కేంద్రం తీసుకు వచ్చినటువంటి ఈ యాప్ లో రైతు పంట తదితర వివరాలు నమోదు చేయాలని అలా నమోదు చేసుకుంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేయమనే నిబంధన సరియైనది కాదని విమర్శించారు. జిల్లాలో ప్రతి రైతుకు స్మార్ట్ ఫోన్ లేవని స్మార్ట్ఫోన్లో ఉన్న సరైనటువంటి అవగాహన నెట్టు తదితర ఇబ్బందులు ఉంటాయని కాబట్టి ఈ యాప్ లో



నమోదు చేయాలనే నిబంధనతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారి ఇచ్చే టోకన్ ద్వారా పత్తి కొనుగోలు చేసే విధంగా జిల్లా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పత్తి క్వింటాలకు ..10075 రూపాయలు చెల్లించాలని పత్తి కొనుగోలు చేసిన 24 గంటల లోపల రైతు అకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఆమె కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులను సూచించారు. జిల్లాలో వెంటనే వీలైనన్ని ఎక్కువ చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రైవేటు పత్తి వ్యాపారం నుండి రైతులను కాపాడి మద్దతు ధర చెల్లించే విధంగా కృషి చేయాలని ఆయన అధికారులను సూచించారు. వర్షాల వలన తెగుళ్ల వలన ఇప్పటికే పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రస్తుతము కురుస్తున్న అకాల వర్షాల వలన పత్తి రంగు మారిందని సాకుతో ప్రైవేట్ వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తున్నారని కాబట్టి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీసం మద్దతు ధర ..10075 రూపాయలు కచ్చితంగా అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్, గౌడ్ టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చెన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, రైతు సంఘం నాయకురాలు గురిజ,స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాసం మొదటి సోమవారం పూజలు

*నార్కెట్పల్లి ప్రభాతవర్త అక్టోబర్ 27*

హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసం అందునా తొలి సోమవారం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో విశేష పూజాది కార్యక్రమాలను ఆ గ్రామాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జామునే ఆలయాలకు వెళ్లి కార్తీక దీపారాధనలు చేసి భక్తిశ్రద్ధలతో పరమశివుని ప్రార్థించారు.వసతి ఉన్నచోట ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో తమ కుటుంబ



సమేతంగాదేవాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉదయం నుంచే భక్తులు గంగాజలంతో, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు,పుష్పాలతో శివలింగాభిషేకాలు చేసి,భక్తి గీతాలతో,"ఓం నమః శివాయ" జపములతో పరమశివుని ఆరాధనలో లీనమయ్యారు. శివలింగాభిషేకం, పుష్పార్చన, దీపారాధనతో ఆలయం పవిత్రతతో కాంతివంతమై, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల హృదయాలు భక్తి పరవశంతో నిండిపోయాయి. ఆలయంలో ప్రతిరోజు ప్రాతః ప్రదోష సమయాలలో దీపారాధన, అభిషేకం,అర్చన ఇత్యాధి కార్యక్రమాలు కొనసాగుతూ ఉంటాయి కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు చైర్మన్ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

*నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 27*

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ ఇచ్చిన వాగ్దానాల నెరవేర్చకుండా ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ టిఆర్ఎస్ తోనే నిజమైన అభివృద్ధి, అన్ని వర్గాలకు అవసరమైన సంక్షేమ ఫలాలు అందుతాయనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని మైనార్టీల సంక్షేమం టిఆర్ఎస్ తోనే సాధ్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం శంషాబాద్ లో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి మైనారిటీ సమావేశం లో ఈ మేరకు ఆయన



మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కేవలం టిఆర్ఎస్ తోటే సాధ్యపడిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ మోసపూరిత పాలన సాగిస్తుందని, దీనిని కార్యకర్తలు అందరూ ప్రజలకు అవగాహన కలిగేలా తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి మెహమూద్ అలీ,రాష్ట్ర ముఖ్య మైనారిటీ నాయకులు, ఉమ్మడి నల్లగొండ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి వాజిద్ అలీ, రామన్నపేట మాజీ ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఆమెన్, ఎండి అమీర్, చిట్యాల మాజీ ఎంపీటీసీ షేక్ మోసిన్, జానీ పాషా,సయ్యద్ రెహమాన్, నకిరేకల్ నియోజకవర్గ చిట్యాల, నార్కట్పల్లి, రామన్నపేట, కట్టంగూరు మండలాల మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోమసముద్రం చెరువుని కాపాడాలని ఫిర్యాదు..

*నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 27*

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం సోమసముద్రం చెరువు పై జరుగుతున్న 50 ఎకరాల ప్రభుత్వ భూమి, చెరువు శిఖం ఆక్రమణల గురించి అదేవిధంగా చెరువులో వెంచర్ చేసి కడీలు పాతుతున్న నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కు సోమవారం జరిగిన జిల్లా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో, ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నవీన్ ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు పై అడిషనల్ కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు తక్షణమే దర్యాప్తు చేసి, చెరువు భూమిని కాపాడే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవీన్ మాట్లాడుతూ "చెరువు కాపాడితే ఊరు నిలుస్తుంది, జీవం నిలుస్తుంది...!"మన గ్రామ చెరువు మన ప్రాణాధారం, రైతులకు నీరు, పశువులకు తాగునీరు, ప్రకృతికి ఆభరణం అని, అందరం కలిసి చెరువును రక్షి ంచుకోవాలని పిలుపుని చ్చారు. ఎవరైనా చెరువులో ఆక్రమణకు ప్రయ త్నిస్తే, మనందరం ఒక్కటిగా ఎదిరించాలని అన్నా రు. అందరం చేతులు కలిపి, చెరువును శాశ్వ తంగా రక్షి ంచే దిశగా ముందడుగు



వేయాలని,ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా వ్యవహ రిస్తేనే మన ప్రకృతి సంపద సురక్షి తంగా ఉం టుందని అన్నారు.ఓట్ల కోసం ఊరిని బాగు చేస్తా అన్న వ్యక్తులకు, రేపు మీ ఓటుతోనే సమాధానం చెప్పాలని,ముందుండి ఊరి కోసం ఆలోచించే యువ రక్తాన్ని ప్రోత్స హించాలని కోరారు.

# ఘనంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త, లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సోమవారం కట్టంగూర్ లోని సాందీపని పాఠశాలలో పీఎంజేఫ్ లయన్ కె.వి.ప్రసాద్ ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు, సహాయ కార్యదర్శి బసవోద్ వినోద్ కుమార్, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, తవిడబోయిన నరసింహ, రాపోలు వెంకటేశ్వర్లు, గోశిక ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.




# రాములమ్మ మృతదేహానికి దైద ఘన నివాళి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*



ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కుడు, పాలసంఘం మాజీ చైర్మన్ మురాల శేఖర్ నాయనమ్మ మురాల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం టీపీసీసీ ప్రధానకార్యదర్శి దైద రవీందర్ డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల స్8శిశుపాల్ రెడ్డితో కలిసి గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట నాయకులు నాగంపల్లి కిషోర్, నీలకంఠం లింగస్వామి, దశరథ, శేఖర్, దినేష్, సత్తయ్య, ముత్తయ్య, వెంకన్న, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

# మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది

*చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లోని శంషాబాద్ లో సోమవారం నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఉపముఖ్యమంత్రి, మహమూద్ అలీ హాజరైన ఈ సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు చిట్యాల మండలానికి చెందిన మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసిన్, మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడు యండి. వాజీద్, నాయకులు యండి ఆమేర్, జానీపాషా, షేక్ చాంద్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని, రూ.4 వేల కోట్ల బడ్జెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మాట తప్పిందని బీఆర్ఎస్ లోనే మైనారిటీలకు న్యాయం జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మైనారిటీలు కృషి చేయాలని సమావేశంలో వారు సూచించినట్లు తెలిపారు. అంతకుముందు మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# రాములమ్మ మృతికి సీపీఎం నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*



వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ సభ్యురాలు, మాజీ ఉపసర్పంచ్ గడ్డం రాముల మ్మ (70) అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్ లు పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలోని రాములమ్మ నివాసానికి వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఉపసర్పంచ్ గా గ్రామానికి తమ భర్త అంజిరెడ్డి తోపాటు రాములమ్మ చేసిన సేవలు మరువలేనివన్నారు. గ్రామ సమస్యలతో పాటు మహిళా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. అంత్యక్రియల్లో సిపిఎం నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల నాయకులు అరూరి శ్రీను, నెలికంటి నర్సింహా, పంది నరేష్, దేశబోయిన లింగస్వామి, అరూరి నర్సింహా, దేశబోయిన నర్సింహా, గడ్డం నర్సిరెడ్డి, కూనూరు గణేష్, గోలి సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

## చదువుకునేందుకు వచ్చే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలి

*నల్గొండ టౌన్ అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ హాస్టల్ చదువుకునేందుకు వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థికి కులాల ప్రాతిపాదికంగా కాకుండా ప్రతి ఒక్కరికి హాస్టల్లో వసతి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. మారుమూల ప్రాంతాలలో కేవలం ఒకే హాస్టల్లో ఉంటే అందులో ఒక కులానికి సంబంధించిన వారిని మాత్రమే తీసుకుంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో విద్యార్థులు వసతి పొంది మంచి విద్యను అందుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు చార్జీలు పెంచితే నల్గొండ జిల్లాలో జిల్లా వసతి గృహ అధికారులు ఎస్సీ హాస్టల్లో ఎస్సీ విద్యార్థులు, బీసీ హాస్టల్ లో బీసీ విద్యార్థులు, ఎస్టి హాస్టల్లో ఎస్టీ మాత్రమే ఉండాలంటూ విద్యార్థుల్లో కూడ కుల తారతమ్య భేదం చూపడం దుర్మార్గమన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువులను దృష్టిలో ఉంచుకొని ఏ హాస్టల్లో ఏ విద్యార్థికైన హాస్టల్ సౌకర్యం కల్పించే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ డీడీలకు జిల్లా కలెక్టర్ చెప్పాలని అన్నారు.ఎస్సీ హాస్టల్లో 12 శాతం మంది బీసీలు మాత్రమే ఉండాలి ఇతర కూలాల వారు ఈ హాస్టల్లో ఉండరాదు అంటూ షరతులు పెట్టడం సమంజసం కాదని, ఈ నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. జిల్లా కలెక్టర్ పేద, మధ్యతరగతి విద్యార్థుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అందరికీ ఏ హాస్టల్లో నైనా ఏ కులానికి చెందిన విద్యార్థికైన హాస్టల్ లో వసతి కల్పించాలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, నాయకులు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక

**లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహణ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**నల్గొండ టౌన్ అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ శ్రీ గార్డెన్స్ లో సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి2025 27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని( 154) మద్యం దుకాణాలకు వచ్చిన(4906) దరఖాస్తుల నుండి లక్కీడ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రాను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు . ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తులలో జిహెచ్ఎంసి తర్వాత నల్గొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందని అన్నారు. మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని, మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల



ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడాం జరుగుతుందని ఆమె వెల్లడించారు. కాగా గౌడ సామాజిక వర్గానికి (34 )మద్యం దుకాణాలు, ఎస్సీలకు (14 ), ఎస్టీలకు (4) దుకాణాలను కేటాయించడం జరిగిందని ఎక్సయిజ్ సూపరింటిండెంట్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులను చెల్లించాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు**

**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 27, ప్రభాత వార్త:**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు, సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికులకు గత కొన్ని రోజులుగా బిల్లులు రాక అనేగా



హారతి ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం సభ్యులను చెల్లించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మమ్మ, సాలమ్మ, కవిత, భూలక్ష్మి శ్రీ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓ గా వంశిధర్

*మాడుగులపల్లి,అక్టోబర్ 27ప్రభాతవార్త*



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసిన తిరుమల స్వామి బదిలీపై వెళ్లగా, మాడుగులల్లి, ఎంపిఓ గా పనిచేస్తున్న టీ సంగీత కు అదనపు బాధ్యత లు నిర్వహించగా, సోమవారం మాడుగులపల్లి ఎంపిడిఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా, జీ వంశిధర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తిమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 27(ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు. వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పంటలను తడవకుండా చూసుకోవాలని తగిన సూచనలను కొనుగోలు కేంద్రం ఇంచార్జి మరియు రైతులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటరెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య వారసత్వాన్ని కొనసాగిస్తాం

*తిరుమలగిరి అక్టోబర్ 27 ప్రభాతవార్త*

తిరుమలగిరి పట్టణ కేంద్రం నుండి సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో 80 కుటుంబాలు సోమవారం నాడు ఆదర్శనగర్ చెందిన కుటుంబాలు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పార్టీ గోగినపల్లి వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో చేరారు. వారికి పార్టీ కండువగప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ కామ్రేడ్ పొట్ల నరసయ్య వారసత్వాన్ని కొనసాగిస్తామని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి గడ్డ విప్లవ పోరాటాలకు పుట్టినిల్లుని కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య అమరత్వం ఈ గడ్డకు చెరగని విప్లవ చరిత్రని లిఖించిందని అన్నారు సిపిఐ ఎంఎల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పొట్ల రామ నరసయ్యని 1976లో ఎమర్జెన్సీ కాలంలో ఇప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ చేసిందని అన్నారు వారందరూ పార్టీ కుటుంబ సభ్యులు అని వారికి ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ ముందుండి వారిని అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు నియంతృత్వ పాలక పార్టీల విధివిధానాలు నచ్చక పేద ప్రజలకు విప్లవ పార్టీ అండగా ఉంటుందని నమ్మి వచ్చిన ప్రజలకి విప్లవ అభినందనలు తెలియజేస్తూ తిరుమలగిరి ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పడాలని వారిని కోరారు ఇకనుండి తిరుమలగిరి ప్రాంతంలో పాలక పార్టీలు చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై మాస్ లైన్ పోరాటాలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ,పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి స్వరూప శిరోమణి సూర్యాపేట జిల్లా పిఓడబ్ల్యూ కార్యదర్శి కొత్తపల్లి రేణుక పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

*నల్గొండ కలెక్టరేట్ అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీ కరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన ఫిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (98 )ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (53), రెవెన్యూ శాఖకు (45 )ఫిర్యాదులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎస్సై శంకర్

*అక్టోబర్ 27 ప్రభాత వార్త తిప్పర్తి*



తిప్పర్తి మండలం ఎస్ఐ వి శంకర్ పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా తిప్పర్తి మోడల్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతిభగల విద్యార్థులు రాసిన వారిలో మొదటి నలుగురికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఓపెన్ హౌస్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులని స్టేషన్ కి తీసుకోవచ్చి స్టేషన్ పరిసరాలు చూపిస్తూ స్టేషన్లో సిబ్బంది చేసే విధుల గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో గల సెట్ లో మాట్లాడిపిస్తూ క్రైమ్ వివరాలను ఆకస్మిక సందేశాలను ఎలా తెలియజేస్తారు అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శివ ప్రసాద్ కు మాతృశ్రీ సేవ పురస్కారం

*రామన్నపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన యువకవి, రచయిత గుండాల శివప్రసాద్ సాహిత్యం రంగలో చేస్తున్నా విశిష్ఠ కృషికి గానుతెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవ సంస్థ, తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ వారు ఆయనకు తెలుగు మాతృశ్రీ సేవ పురస్కారాన్ని సోమవారం అందజేశారు. సంస్థ నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఆయన (తెలుగు భాష గురించి) పాల్గొని కవిత గానం చేసి అందరిని విశేషంగా ఆకర్షించారు. సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉందని తెలిపారు. పురస్కార గ్రహీతను పలువురు అభినందించారు

# ధాన్యం కొనుగోలు కేంద్రంకు భూమిని కేటాయించాలి

*బీబీనగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో సర్వే నంబర్ 57 లో గల ప్రభుత్వ భూమిలో ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ గ్రామాన్ని చెందిన నాయకులు, రైతులు సోమవారం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ స్థలాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించవలసి వస్తున్నదని అన్నారు. సర్వే నెంబర్ 57 ప్రభుత్వ భూమి లో ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలానికి కేటాయించడంతో విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా ఉంటుందని రైతులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని ప్రతిభ బస్వయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బద్దం బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు రామ్ కొండల్, సంధిగారి రవి శేఖర్, గండు అంజయ్య, వాకిటి యాదిరెడ్డి, ఆల్వ బుచ్చిరెడ్డి, వాకిటి బాల్ రెడ్డి, ఎర్రబోతు ఆంజనేయులు, జమ్మి గారి జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# పనిమంతుడు అనిపించుకున్న హనుమంతుడు

**పరిపాలన అధికారిగా ఏడాది పూర్తి చేసుకున్న కలెక్టర్**
**పనితీరులో ప్రత్యేకత వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం**
**విద్యార్థుల జీవితాల్లో వెలుగులు పరిపాలనలో పరుగులు**

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*







పనిమంతుడిగా పేరుగాంచిన జిల్లా కలెక్టర్ హనుమంతుడు యాదాద్రి భువనగిరి జిల్లాకు పరిపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నారు. ఈ ఏడాదిలో ఆయన చూపిన పరిపాలన చాతుర్యం, సృజనాత్మక ఆలోచనలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చూపిన చొరవ ఆయనను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేశారు. కలెక్టర్గా ఏడాది కాలంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో తనదైన ముద్రవేశారు .ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందుబాటులో చేర్చేలా కార్యాచరణ రూపొందించడంతోపాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తూ పరిపాలన దక్షత చాటుకున్నారు పారదర్శకమైన పాలనకు పెద్దపీట వేసి అవినీతి అక్రమార్కుల పట్ల సింహ స్వప్నంగా నిలిచారు . అణగారిన వర్గాలకు సంక్షేమ పథకాలను ,విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు విన్నూతనమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు..ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీగా...సేవలు అందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం హనుమంత రావు,నేటికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ..పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా,....విద్యా, వైద్యం, సంక్షేమం, జిల్లా అభివృద్ధి, పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే... ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్థవంతమైన పాలనను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా లో అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ... లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యా, వైద్య, ఇందిరమ్మ ఇండ్లు, అమ్మకు భరోసా, పల్లె నిద్ర,హాస్టల్ నిద్ర, ప్రజా వాణి,ఉద్యోగ వాణి, వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ....జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... రాత్రి బసలు చేస్తూ...పాఠాలు బోధిస్తూ... విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు . లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.విద్యార్థుల విద్యా బోధన పై ప్రత్యేక శ్రద్ధ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేరే విధంగా ఫోకస్ పెట్టి, అడ్మిషన్లు పెరిగేలా చూశారు. గత సంవత్సరం పదో తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 200 మంది విద్యార్థులకు సైకిళ్ళ ను బహుమతిగా అందజేయడం జరిగింది, విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించడం కూడా జరిగింది, విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సంక్షేమ హాస్టల్స్ లో నిద్ర చేశారు.జిల్లాలోని 675 ప్రభుత్వ పాఠశాలల్లో వాష్ రూమ్స్, త్రాగు నీరు, వంట గదులు, సిసి కెమెరా వంటి మోలిక సదుపాయాలు కల్పించారు. రెసిడెన్సీయల్ స్కూల్ లో నిద్ర చేస్తూ విద్యార్థుల చదువు తీరును పరిశీలిస్తున్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచడమే కాకుండా, వారి లక్ష్యాలు చేరుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలపై శ్రద్ధ పెట్టడం జరిగింది. జిల్లా అధికారులు కూడా హాస్టల్ నిద్ర చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటూ వారి లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి రోజు స్కూల్స్ ను తనిఖీ చేస్తూ నాణ్యమైన మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించడంలో కలెక్టర్ కృషి చేస్తున్నారు.పేద విద్యార్థులకు అండగా ఉంటూ తన వంతు సహాయం అందించడంలో ముందు ఉంటూ... నారాయణపూర్ మండలం కంకణాల గూడెంలో నిరుపేద విద్యార్థి అయిన భరత్ చంద్ర కు ఆర్థిక సహాయం క్రింద వారి కుటుంబానికి నెల నెల గ్రాసరీ, మరియు చదువుకోడానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడంలో ముందున్నారు...

### గ్రామాల్లో పల్లె నిద్ర కు శ్రీకారం..

పల్లె నిద్ర లో భాగంగా గ్రామంలోని నెలకొన్న సమస్య లను సత్వర పరిష్కారం కోసం గ్రామసభ లో గ్రామంలో ఉన్న సమస్యలను ఒకే వేదిక పై తెలుసుకుంటూ, తన పరిధిలో లో వచ్చిన సమస్య లను అప్పటికప్పుడు వివిధ శాఖల అధికారుల సమక్షంలో కలెక్టర్ పరిష్కరించడానికి చొరవ చూపారు.

### ప్రజా పరిపాలనలో కొత్త మైలురాయులు

..ప్రతి సోమవారం నిర్వహించే ˇమీ కలెక్టర్ మీతో ( ప్రజావాణి )కార్యక్రమం ద్వారా వేలాది మంది ప్రజల వినతులు పరిష్కరించబడ్డాయి.డిజిటల్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఇ–గవర్నెన్స్, ఆన్లైన్ ఫిర్యాదు వ్యవస్థ, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్లో జిల్లా రాష్ట్రంలో ముందంజలో నిలిచింది. సామాజిక సేవకు కట్టుబాటు..జిల్లాలోని అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, ఆంగన్వాడీ కేంద్రాలను స్వయంగా సందర్శించి సమస్యలు పరిష్కరించడం ఆయన పరిపాలనా హృదయాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రజా సంక్షేమం, పరిపాలనా పారదర్శకత, అభివృద్ధి లక్ష్యాల సాధన – ఈ మూడు రంగాల్లో హనుమంతరావు నాయకత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు కొత్త దిశను చూపింది.

## భువనగిరి వార్త



## ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ కు వినతి

*భువనగిరి రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త :*



భువనగిరి పట్టణంలో ఐకెపి సెంటర్లు ప్రారంభించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ డేలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలోని రైతులు వరి కోతలు కోసి గత 20 రోజులుగా ఐకెపి సెంటర్లు ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అకాల వర్షాలకు తడిసి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఐకెపి కేంద్రాలను ప్రారంభించి ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,కార్యవర్గ సభ్యులు కల్లూరి నాగమణి,కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బండి రవి,బాలకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## భాస్కర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన కార్మికులు

*రామన్నపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మండల కేంద్రంలో ఎస్పీఎంలో పనిచేస్తున్న భాస్కర్ రెడ్డి ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందడంతో మండల కేంద్రంలోని ఎస్ పి ఎం కార్మికులు సోమవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందుల అంజయ్య భాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల నుంచి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. నిత్యం కార్మికులు ప్రమాదంలో పనిచేయాల్సి వస్తుంది అని, జిల్లాలోని ట్రాన్స్ఫర్మర్ రిపేర్ సెంటర్లో పనులు చేయకుండా నేడు బందు పాటించామని, కార్మికులకు ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు తగు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్మికులు మేడి రమేష్, ఐత రాజు లక్ష్మణ్, కందుల శ్రీను, గుమ్ముల రమేష్, శ్రీనివాస్, నరేష్, కుమార్, నాగరాజు, నందు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైన్స్ లను ఊరు బయట ఏర్పాటు చేయాలి భూదాన్

*పోచంపల్లి,అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న వైన్స్ లను ఊరు బయట ఏర్పాటు చేయాలని మున్సిపల్ కు చెందిన నేతాజీ యువజన సంఘం, పద్మశాలి యువజన సంఘం, వివేకానంద యువజన సంఘం,కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం, పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సార బాలయ్య గౌడ్, గునిగంటి రమేష్ గౌడ్,శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, వంగూరి రాజు, బోడిగే లింగంగౌడ్, గునిగంటి మల్లేష్ గౌడ్, కోయడ నరసింహా గౌడ్, శ్రీశైలం, కుంకి లక్ష్మీనారాయణ, బొక్క బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాలు చేయాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 27 ప్రభాతవార్త*

కార్మికుల హక్కుల చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తుందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని, అందులో భాగంగానే లేబర్ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డకుంటున్నారని విమర్శించారు.



కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**మిర్యాలగూడ అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న అన్నప్రసాధ వితరణ 6వ రోజు దాదాపు 2,500 మంది అయ్యప్ప, ఆంజనేయ , శివ మాలధారణ ధరించిన స్వాములకు అన్నప్రసాధ వితరణ చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ దేశ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మాలధారణ చేసిన స్వాములకు రాష్టంలో ఎక్కడ లేని విధంగా వేలాది మందికి 41 రోజులు అన్న ప్రసాధ వితరణ చేస్తున్న అన్న దాత



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, సామాజికవేత్త, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, యాదగిరి, 22 వ వార్డు ఇంచార్జ డాక్టర్ గోవర్ధనచారి, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

*మిర్యాలగూడ, అక్టోబర్ 27. ప్రభాతవార్త:*

మిర్యాలగూడ పట్టణంలోని శివారు ఆవాస ప్రాంతమైన ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఇందిరమ్మ కాలనీలో బడుగు బలహీన వర్గాలకు చెందిన సుమారు 2000 మంది పేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారి పిల్లల విద్యాభివృద్ధికి కాలనీలో ఎలాంటి ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో కాలనీకి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో గల పట్టణానికి బైపాస్ జాతీయ హైవే రహదారిని దాటి పిల్లలు అక్కడి పాఠశాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) సహకారంతో మండల



విద్యాధికారి ద్వారా కలెక్టర్ కు గతంలో పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. దీంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి సహకారంతో కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట పల్లె భాస్కర్,రాచూరి బిక్షం, ప్రశాంత్ తదితరులున్నారు.

# స్వచ్ఛ రైతు బజారు గా గుర్తింపు పొందాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 27 ప్రభాతవార్త*



మిర్యాలగూడ రైతు బజారు స్వచ్ఛ రైతు బజారు గా గుర్తింపు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. సోమవారం తెల్లవారు జామున రైతు బజారు ను పరిశీలించిన ఎమ్మెల్యే మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పనితీరును ప్రసంసిస్తూ పక్కడబంది పారిశుధ్య చర్యలతో రైతులకు, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కోరారు. పరిశుభ్రత కోసం రైతులు తమకు కేటాయించిన షాప్ లలో మాత్రమే కూరగాయలు విక్రయించాలని, రాకపోకలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతిరోజు కూరగాయల వ్యర్థాలను రోడ్ల పై పారవేయకుండా డంపింగ్ యార్డ్ కు తరలించాలని కోరారు.

# నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు

*మిర్యాలగూడ. అక్టోబర్ 27 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో గ్రేడ్ ఒన్ సూపర్వైజర్ గా ఐటిపాముల నిహారిక సోమవారం సిడిపిఓ మమతకు నియామాక పత్రాన్ని అందజేసీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖలో భర్తీ చేసేందుకు టీజీపిఎస్సీ ప్రత్యేక రిక్రూట్మెంట్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడించి, శాఖకు అప్పగించగా నల్లగొండ జిల్లాకు 11 మందిని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆయా ప్రాజెక్టులకు కేటాయించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఒక సూపర్వైజర్ పోస్టు ఖాళీగా ఉందని తెలిపారు. ప్రస్తుత నియామకంతో సరిపోను సూపర్ వైజర్లు ఉన్నారన్నారు. అదే విదంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టుల ఖాళీలు ప్రభుత్వానికి నివేదించిన తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో నాణ్యమైన గుడ్లు, పాలు, బాలామృతం, భోజనం, పౌష్టిక ఆహారమందిస్తున్నామని తెలిపారు. నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మిర్యాలగూడ వార్త



# కుండల తయారీలో నైపుణ్య శిక్షణ

*.మాడుగులపల్లి,అక్టోబర్ 27ప్రభాతవార్త*




,కుంభార్ సశక్తి కరణ్ కార్యక్రమం లో భాగం గా, గ్రామోద్యోగ్ వికాస్ యోజన 202526 గాను, కుమ్మరి సారె నైపుణ్యాభివృద్ధి శిక్షణను,కేంద్ర ప్రభుత్వ, ఖాది గ్రామీణ పరిశ్రమల కమిషన్,కేంద్ర సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మాడుగులపల్లి, వేములపల్లి మండలాలకు చెందిన కుమ్మరులకు,ఈ నెల 27 నుంచి నవంబర్ 5 వరకు, వేములపల్లిలోని,కుమ్మరి వాడలో నిర్వహించనున్నట్లు, మాస్టర్ ట్రైనర్ ఎర్ర శివ ప్రసాద్ తెలిపారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ట్రైనింగ్ సర్టిఫికెట్ తో పాటు,30,000 వేల విలువ కలిగిన కుండల తయారీ యంత్రాన్ని అందించ నున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు 9391151508 చరవాణి కి సంప్రదించాలని తెలిపారు.

# కొండేటి మల్లయ్యకు డిసీసీ ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి

*మాడుగులపల్లి,అక్టోబర్ 27ప్రభాత వార్త*



కాంగ్రెస్ పార్టీలో జిల్లాఅధ్యక్షుల ఎంపిక పై సుదీర్ఘ కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కీ,పార్టీ అధికారంలో ఉన్నా,లేకున్నా పార్టీ కి,పార్టీ పటిష్టతకుఎన్నో సంవ త్సరాలనుండి ,అహర్నిశలు కృషి చేసి, పార్టీ లైన్ కీ కట్టుబడి, పార్టీ కోసమే పని చేసిన,బడుగు బలహీన వర్గాలకు చెందిన,కొండేటి మల్లయ్య కు,డీసీసీ పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పత్రిక సమావేశంలో తెలిపారు.

# భోజన కార్మికుల వేతనాలను ఇవ్వాలని సబ్ కలెక్టర్ కు వినతి

ఎండి సయ్యద్

*మిర్యాలగూడ అక్టోబర్ 27 ప్రభాతవార్త*



మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల చెల్లింపులను ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం చేశారని,సత్వరమే వేతనాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ వేతనాల చెల్లింపులకు నిధులు విడుదల చేశామని,ప్రభుత్వం చెబుతున్నప్పటికీ. ఖాతాలో నిధులు జమ కాలేదు అన్నారు. ఏడాది నుండి వంట బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం గుడ్లను సరఫరా చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. వంట గ్యాస్, సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరి. జిల్లా నాయకురాలు విజయలక్ష్మి మ్మ. కార్మికులు వెంకటమ్మ. రహి మునిసా . సుజాత. జి రమేష్. విజయ కుమారి. లీల. నాగమణి ఉన్నారు.

## శ్రీ స్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్ళచెర్వు అక్టోబర్ 27 ప్రభాత వా*

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి



వారి ఆలయములో కార్తీక సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు బిళ్వ అర్చనలు, శత ఘంటాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు దైవ నామ స్మరణ భజనలు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరధనలు, వైభవంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీ షిరిడి సాయిబాబా శ్రీనగర్ కాలని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియా నగర్ శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణ, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ అభిషేకములు, దీపోత్సవములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి: నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్: చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరా కార్డుల పంపిణీ



*గరిడేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*

సహకార సంఘం పరిధిలోని రైతులు ఎరువుల సరఫరా కార్డులను సద్వినియోగం చేసుకోవాలని రాయని గూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ కోరారు. కీతవారిగూడెంలో సోమవారం సహకార సంఘం కార్యాలయంలో ఎరువుల సరఫరా కార్డులను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా ఈ ఎరువుల సరఫరా కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు ఎరువుల సరఫరా కార్డుల ద్వారా వారికి అవసరమైన ఎరువులను సకాలంలో పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు బాలూరి అంజయ్య, పోటు నాగేశ్వరరావు, సంఘం సీఈవో నిడిగొండ కనకయ్య, సిబ్బంది కాత్రేవుల లక్ష్మయ్య, పాలెల్లి అంజయ్య, దొంగరి శ్రీను, నకరికంటి సాయిలు, కేశ గాని హరీష్, రైతులు ముత్తినేని సుబ్బయ్య, కోటేశ్వరరావు, దొంగరి కోటయ్య, చిత్తలూరు వీరస్వామి, ముత్తినేని రామయ్య, జుట్టుకొండ లక్ష్మయ్య, కీత రమేష్, షేక్ నాగుల మీరా, కీత అంజయ్య, కీత వెంకటేశ్వర్లు, జుట్టు కొండ సైదయ్య, ముత్తినేని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి

*గరిడేపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

:గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాల ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఈ విషయంపై ఎంపీడీవో సరోజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 14 గ్రామ పంచాయతీలకు సంబంధించిన జిపి కార్మికుల వేతనాలు గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సిబ్బంది బ్యాంకు ఎకౌంటు కెనరా బ్యాంకులో ఉండటంతో సిబ్బంది వేతనాలు ప్రతి మూడు నెలలకు ఆలస్యంగా వస్తున్నాయని తెలిపారు. జిపి కార్మికులు తమ ఎకౌంటును మార్చి వారికి శాశ్వత పరిష్కారం చూపాలని యాకూబ్ కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల ఎకౌంట్లో మార్చాలని గతంలో కూడా ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కొండ సైదులు, అమరవరపు రమేష్, నాగాచారి, అమలవరపు మధు, వెంకన్న, జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు చేయకపోతే సమరమే

*నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల్లోనూ విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించు కుంటే యుద్ధానికైనా సిద్ధమెననిబీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు హెచ్చరించారు, సోమవారం ఆయన నేరేడుచర్ల లో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు కావాలంటే షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాల్సిందేనని విద్యా ఉద్యోగాల్లో బీసీలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా రిజర్వేషన్ అమలు జరగాలని స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాల కాలంలో బీసీలు అన్ని రంగాల్లోనూ వెనుకబాటు తనానికి గురవుతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంలో కూడా బీసీలపై పాలకులకు ఎందుకింత వివక్షత చూపుతున్నారని ఆరోపించారు,ఆయన వెంటబీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్ మండల అధ్యక్షుడు భక్తుల శ్రీనివాస్ గౌడ్ లు ఉన్నారు

## పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు



*నేరేడుచర్లఅక్టోబర్27ప్రభాతవా*

నేరేడుచర్లలోని పెన్షనర్ల భవనంలో సోమవారం సామూహిక జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణాచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈనెల లో జన్మించిన నూకల కమలమ్మ ప్రతి కంఠం సీతారామమ్మ లను పూలమాలలు శాలువులతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము పెన్షనర్లకు రావలసినటువంటి ఐదు డిఏలు హెల్త్ కార్డులు పిఆర్ సి బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో పెన్షనర్ లువచ్చే నెలలో మహా ధర్నా నిర్వహించడానికి తీర్మానించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పి సత్యనారాయణ బి బుద్ధారెడ్డి సిహెచ్ వీరభద్రరావు కే రంగారెడ్డి తెరిసా లక్ష్మీ మీకాంతమ్మ రామస్వామి బి సుందరయ్య పి శ్రీరామ్ రెడ్డి బుద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శివాలయాలలో కార్తిక శోభ





*నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త*

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణము మండలంలో శివాలయాల్లో కార్తీక శోభ సంతరించుకున్నది, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, ఇరువంటి శ్రీనివాస శాస్త్రీయ ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు, కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి, శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి, స్థానిక ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు, భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ లు రాచకొండ కోటేశ్వరరావు చిత్తనూరు సత్యనారాయణ లు పర్యవేక్షి ంచారు






## కన్నుల పండువగా శ్రీరామ యజ్ఞ మహోత్సవాలు





*. నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా మూడు రోజులపాటునిర్వహిస్తున్న శ్రీరామ యజ్ఞం మహోత్సవంలో భాగంగా రెండవ రోజు సోమవారం కన్నుల పండువగ పూజా కార్యక్రమాలు జరిగాయి, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సమకూర్చిన ఉత్సవ విగ్రహాలకు, రామ దండానికి వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు పుష్పాలంకరణ గులాబీలతో అష్టోత్తరము తదితర పూజకార్యక్రమాలను నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ రామచంద్రరావు, రాచకొండ నాగ మాధవరావు, రాచకొండ నరేష్, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య, గుండా సత్యనారాయణ, రాచకొండ విజయ్,కొణతం రాంరెడ్డి, పొనుగోటి జంగారావు,చెరుకుపల్లి కిషోర్, కొప్పు లక్ష్మీ మ్నారాయణ గౌడ్, ధూళిపాల ధనుంజయ నాయుడు, రాచకొండ అంజయ్య, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, కొణతం వెంకట్ రెడ్డి, భరత్, నూకల వెంకటరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, ఉమ్మడి సైదిరెడ్డి, గోలి సైదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, గుండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నేత రమేష్ మృతి

*నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, నేరేడుచర్ల పట్టణ మండల మాజీ అధ్యక్షులు, కరసేవకులు,తెలంగాణ ఉద్యమ కారుడు తాళ్లూరి రమేష్ గుండెపోటుతో ఆకస్మికంగా ఆదివారం రాత్రి మృతి చెందారు, బిజెపి నాయకులు కార్యకర్తలు సోమవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలోబిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీల రెడ్డి, నేరేడుచర్ల, పాలకవీడు పట్టణ మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, రామావత్ నరినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, బీజేపీ నాయకులు ఉరిమెల్ల రామ్మూర్తి, మెట్టు శ్రీనివాసరెడ్డి, తాళ్ళ నరేందర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాంపెల్లి నారాయణరెడ్డి, గంధం శావయ్య, వీరబాబు, వెన్నెం సురేష్, విమల, కృష్ణవేణి, తాటికొండ పరమేష్ రెడ్డి, జగతయ్య ఇందూజ పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ సదస్సు ర్యాలీని జయప్రదం చేయండి

*నేరేడుచర్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త*



సిజెఐ మీద జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1హైదరాబాదులో నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ సదస్సు ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ సోమవారం కోరారు, గ్రామాల వారీగా ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రచారం సమీకరణకై కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలోజిల్లా ఎమ్మెస్ పి ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మండల ఉపాధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు దూరపల్లి వెంకటేశ్వర్లు పట్టణ ఉపాధ్యక్షుడు ఇంజమూరి వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే శ్రీకాంత్ ధార వెంకటేష్ గజ గంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 27,ప్రభాతవార్త:జిల్లా రాజకీయ వాతావరణాన్ని కుదిపేస్తున్న సంచలన పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన బహిరంగ ప్రకటనల ఆధారంగా, పలువురు మాజీ ఉన్నత ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ ప్రకటనలను సాక్ష్యాధారాలుగా తీసుకుని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల ఐలయ్యలు "బీఎన్ఎస్-2023 చట్టంలోని సెక్షన్ 180 కింద కేసు నమోదు చేయాలని" పోలీసులకు లేఖలో పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కుమార్తె కవిత చేసిన వ్యాఖ్యలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన కీలక సమాచారంగా పరిగణించబడాలని, ఆమె వాంగ్మూలం ,కీలక సాక్ష్యంగా దర్యాప్తులో పొందుపరచాలని వారు కోరారు.వారంతట వారు పోలీస్ స్టేషన్‌కు నడిచి వెళ్లి, స్టేషన్ హౌస్



ఆఫీసర్ భాస్కరరావుకు లేఖ అందజేయడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. కల్వకుంట్ల కవిత వ్యాఖ్యల ప్రాధాన్యం..కవిత చేసిన ప్రకటనల్లో, గత పాలనలో కొంతమంది కీలక నేతలు తమ అధికారాల దుర్వినియోగం ద్వారా పెద్ద మొత్తంలో ఆస్తులు కూడబెట్టినట్లు, ప్రాజెక్ట్ కాంట్రాక్టుల ద్వారా భారీ అవినీతి జరిగిందని సూచనలు ఉన్నాయని ఎంపీ, ఎమ్మెల్యే లు లేఖలో పేర్కొన్నారు.విశేషంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలను వారు ఫిర్యాదులో ప్రత్యేకంగా ప్రస్తావించారు.ప్రజా ప్రయోజన దృష్ట్యా దర్యాప్తు అవసరం."ఇది రాజకీయ ప్రతీకారం కాదు, ప్రజా ప్రయోజనాల కోసం జరగాల్సిన న్యాయపరమైన దర్యాప్తు" అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు."కవిత చేసిన బహిరంగ ప్రకటనలు లైట్‌గా తీసుకునే విషయాలు కావని,ఇవి నేర పూరిత దుష్ప్రవర్తన, అక్రమ ఆస్తుల సృష్టి, అధికార దుర్వినియోగం వంటి తీవ్రమైన అంశాలను స్పష్టంగా సూచిస్తున్నాయని ఆయన అన్నారు.విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎవరైనా ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా చట్టం ముందు సమానమేనన్నారు. పోలీస్ ల ప్రతిస్పందన..యాదగిరిగుట్ట స్టేషన్ హౌస్ ఆఫీసర్ భాస్కరరావు మాట్లాడుతూ, "ఫిర్యాదు స్వీకరించాం. ప్రాథమిక విచారణ జరిపి, అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేస్తాం" అని తెలిపారు.వారి ప్రకారం, కవిత చేసిన వ్యాఖ్యల వీడియో రికార్డులు, లిఖితపూర్వక ప్రకటనలు సేకరించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. జిల్లా రాజకీయాల్లో కలకలం..ఎంపీ, విప్ వంటి ఉన్నత హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడం, రాష్ట్ర రాజకీయ వాతావరణంలో పెద్ద సంచలనంగా మారింది.




## మృతురాలి కుటుంబానికి సాయం

*రాజాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం రాజు ఆధ్వర్యంలో మృతురాలు బోదాస్ యాదగిరి భార్య రాములమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమలో మండల ఉపాధ్యక్షులు చాపూరం శ్రీశైలం , బూత్,బండ ఆంజనేయులు, రాజం నగేష్,అమరాజు నరసింహులు, సుర యాదగిరి, బోదాసు రాములు, బోదాస్ మహేష్, గుర్రాల బాలయ్య, పాల్గొన్నారు

## పలకలు, బ్యాగులు పంపిణీ



*రాజాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*

రాజపేట గ్రామంలోని 4 అంగన్వాడి సెంటర్లలో సుమారు 40 మంది పిల్లలకు జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8,000 రూపాయల విలువైన పలకలు, బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి అశోక్ గౌడ్, బల్ల దామోదర్ ,బెజగం నాగభూషణం, దాచేపల్లి శ్రీనివాస్, కాసోజు సంపత్ ,చలమల్లపల్లి లక్ష్మణ్, చేగుళ్ల వీరయ్య, బిర్రు సురేష్, సంఘం వేణు, చింతల రవీందర్ ,కోయ ఉపేందర్ ,సాధనబోయిన శంకర్ ,కోయ మధు, ఎర్రగోగుల నాగార్జున, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి అండగా ఉంటా :మంత్రి కోమటిరెడ్డి

*మోట కొండూరు ,అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో నిరంతరం పాలు పంచుకుంటానని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . సోమవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో 10 కోట్ల రూపాయలు వ్యయంతో తహసీల్దార్, యం పి డి ఓ, పోలీస్ భవనాలకు చేశారు.సోమవారం మోటకొండూర్ మండలంలో వివిధ పనులకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మోటకొండూర్ మండలంలో నూతన భవనాల శంకుస్థాపనలే కాకుండా దాదాపు 250 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు కూడా మంజూరు చేయడం జరిగిందని టెండర్లకు కూడా పిలవడం జరిగిందన్నా రు.మోటకొండూర్ మండలానికి వివిధ గ్రామాల నుండి డబుల్ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నా రు. కొలనుపాక బ్రిడ్జి పనులు కూడా మొదలు అయ్యాయన్నారు. చెరువులు నింపేందుకు కాంట్రాక్టర్లు మధ్యలో వదిలి పెట్టి పోతే ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మిషన్ లు పెట్టించి 90 చెరువులు నింపి రైతులకు సాగు నీరు అందించిన ఘనత బీర్ల ఐలయ్యకే దక్కుతుందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్ల వచ్చే విధంగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రజాపాలనలో బాగంగా ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారునికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక 10 లక్షలకు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలందరూ కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని గ్రామాల్లో గూడాలు ఉంటాయ ని,అక్కడ డీలర్లు ఉండరు కాబట్టి సిబ్బంది ద్వారా వాళ్ళకి సన్న బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు సౌకర్యం, పి. ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకులు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆలేరు నియోజక వర్గం అభివృద్ధిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు ఎం. పి



చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...గత 10 సంవత్సరాలుగా కొత్త జిల్లాల కొత్త మండలాలు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కానీ ప్రజలకు మండలాల్లో ఏ సమస్య వచ్చిన అధికారులు ఉండి పరిష్కరించాలంటే భవనాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారన్నా రు. జిల్లా కలెక్టర్ వేకప్ కాల్ లో బాగంగా పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్ళి విద్యపై ప్రత్యేక చొరవ చూపారన్నారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....60 ఏళ్ల పోరాటం తెలంగాణ కోసం నీళ్ళు, నియామకాలు, నిధులు, కొరకు రాష్ట్రాల విభజన చేయడం జరిగింది.గత ప్రభుత్వం 10 సంవత్సరం లో చేయని అభివృద్ధి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరం లో చేశామన్నారు. గత ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేసింది కానీ అధికారులు అక్కడ ఉండి పరిష్కరించడానికి భవనాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి గొప్ప ఆలోచన చేసి ప్రజా పాలన వచ్చిన తర్వాత 10 కోట్లతో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ నూతన భవనాలకు శంకుస్థాపనలు చేపట్టడం జరిగింది. వచ్చే ఏడాది లోపు మోట కొండూరు మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు, పిఏసిఎస్ బ్యాంకు ఏర్పాటు కొరకు మంత్రిని కోరారు. మోటకొండూర్ మండలంలో రోడ్లు గుంతల మయంగా మారిందని మంత్రికి తెలుపగా డబుల్ రోడ్ మంజూరు చేయించి ఇవాళ శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కువగా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలోనే 350 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇప్పుడు మరో 50 ఇండ్ల పత్రాలు లబ్ధిదారులకు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కొత్తగా పెళ్లయిన, పిల్లలను రేషన్ కార్డులో చేర్పించాలన్న, ఆరోగ్యశ్రీ ఉపయోగించుకోవాలన్న రేషన్ కార్డు ప్రతి పేదవారికి అవసరమని ప్రజా ప్రభుత్వం ఆలోచించి ప్రతి పేదవారికి రేషన్ కార్డు ఇవ్వాలనే సంకల్పనతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలన్నదే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకం బియ్యంకు బోనస్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేపడుతున్నామన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యతమిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి గారి ఆలోచన అని గుణంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆలేరు ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... మోటకొండూర్ మండలానికి తాసిల్దార్ , ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ నూతన భవనాల ఏర్పాటుకు 10 కోట్లు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు భవనాలు లేక అధికారులు ఇబ్బంది పడుతున్నారని కొత్త భవనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సమస్యలు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు మంత్రి సూచనల మేరకు నూతన భవనాలు 6 నెలల్లో పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో జిల్లా ప్రథమ స్థానంలో అన్నారు. లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడంలో కూడా యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలో ముందుందన్నారు. జిల్లాలో రోడ్ల మరమ్మత్తుల సమస్యల కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మోట మండలంలో డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మహిళలకు 36 కోట్లు బ్యాంకు లింకేంజి ద్వారా ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.అనంతరం మోటకొండూరు మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందజేశారు.తదుపరి మోటకొండూర్ మహిళ సంఘాలకు మహిళ సమైక్య ద్వారా 13.73 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదగా అందజేశారు.

## రేణికుంటలో పొగాకు నివారణ ర్యాలీ

*రాజాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రేణికుంట గ్రామ పంచాయతీ లో పొగాకు రహిత యువత కార్యక్రమంలో బాగంగా గ్రామస్థులకు పొగాకు పట్ల సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, హుక్కా వంటి రూపాల్లో ఉపయోగించబడు పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పై యువతకు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. స్థానిక హెచ్. ఈ.ఓ. భీకు నాయక్ గ్రామస్థులకు వివరించారు. హెచ్. వి. విజయలక్ష్మి, హేచ్. ఎ. ఉపేందర్, ఎ. ఎన్. ఎం. కవిత పంచాయితీ కరొబార్ మహేష్ ఆశలు పాల్గొన్నారు.

## కంప్యూటర్ కాంటాలు ఎప్పటికప్పుడు ధ్రువీకరణ పొందాలి

*రాజాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*



కంప్యూటర్ కాంటాలు ఎప్పటికప్పుడు ధ్రువీకరణ పొందాలని, తప్పుడు తూకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా తూనికలు కొలతలు అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రాజపేట మండలం లోని పలు దుకాణాలు, రాజపేట లోని రైస్ మిల్లులు, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా మాట్లాడారు.

# ఐకెపికొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు మొదలు పెట్టాలి

తుంగతుర్తి. అక్టోబర్ 27. ప్రభాతవాధ్త్నాయం

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20రోజులు దాటినప్పటికి కాంటాలు ప్రారంభించక పోవడం వల్ల రైతులుఇబ్బంది పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు సోమవారం మండల పరిధిలోని బండ రామారం ఐకెపి కొనుగోలు కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దాదాపు రెండు సంహాత్సరాలనుండి రైతులు అన్నివిధాలుగా నష్ట పోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు రెండుసార్లు ఎగొట్టారు ఎగ్గొట్టిందని అన్నారు రుణమాఫీ పూర్తిగా చేయలేదు. ధాన్యం రాసుల మీద పట్టాలు కప్పి ఉంచితే మసీలి రంగు మారుద్దేమనే భయం. మరొకవైపు ధాన్యం ఆరాపోస్తే ఎప్పుడు వర్షం వచ్చి తడిసి పోతాయనే భయం గుప్పిట్లో రైతులు సతమతమవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే మిల్లులు కేటాయించి త్వరగాకాంటాలు ప్రారంభించాలని.



డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో అకారపు భాస్కర్. కొల్లూరి మహేందర్. జటంగి బక్కయ్య. రేగటి రాములు. గడ్డం సూరయ్య. కోరుకొప్పుల ఉప్పలయ్య. వెంకన్న. యాకస్వామి. సోమన్న. మహిళా రైతులు పాల్గొని నిరసన తెలియ చేశారు

## సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

తిరుమలగిరి అక్టోబర్ 27 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు పత్తి జిన్నిక్ మిల్లులలో పత్తి కొనుగోలు కేంద్రాలను తిరుమలగిరి మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ లు సోమవారం నాడు ప్రారంభించారు రైతులు పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు ద్వారా అమ్ముకున్నట్లయితే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు అందుతుందన్నారు దళారుల నమ్మి దళారులకు పత్తి అమ్మినట్లయితే మద్దతు ధర రాకుండా పోవడమే కాక మోసాలకు గురవుతారని ప్రతి ఒక్క రైతు సీసీఐ కొనుగోలు కేంద్రాలనే ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు సీసీఐ ప్రభుత్వ పింజారకం బిబి బన్నీ/బ్రహ్మ కు మద్దతు ధర 8116 రూపాయలు పింజారకం బీబీ ఎస్ పి ఎల్ కు 8060 రూపాయలు పింజారకం ఎం ఈ సిహెచ్ 8010 రూపాయలు మద్దతు ధర ఉంటుందన్నారు నాణ్యత పరిణామాలతో పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన



మద్దతు ధర ప్రతి రైతు పొందాలని ఆమె తెలిపారు దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేశ్ దొడ్డ రమేష్ పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తాసిల్దార్ హరిప్రసాద్ మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు వేణు రావు బైరబోయిన సైదులు రాము మార్కెట్ సెక్రెటరీ సురేష్ సూపర్వైజర్ అనిల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కావొద్దు

మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంతరెడ్డి

.సూర్యాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

పట్టణంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు,సిబ్బంది సహకారంతో పనులు చేయాలి అని మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి అన్నారు. సోమవారం రోజున మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణంలో ఇప్పటి వరకు త్రొవ్వి పెట్టిన ప్రాంతాలలో గ్రావెల్ డస్ట్ పోసి లెవెలింగ్ చేయాలి అని ,ఇక ముందు అండర్ గ్రౌండ్ కొరకు రోడ్డు మధ్యలో త్రొవ్వే టప్పుడు మంచి నీటి పైపు లైన్ డ్యామేజ్ కాకుండా ఏజెన్సీ వారు కో ఆర్డినేషన్ చేసుకోవాలి అన్నారు, ఇప్పటి వరకు డ్యామేజ్ చేసిన నీటి సరఫరా పైపు లైన్ ,జంక్షన్ పనులను,మ్యాన్ వల్ పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు,పట్టణ ప్రజలు అండర్ గ్రౌండ్ నిర్మాణము పనికి సహకరించి త్వరత గతిన పనులను పూర్తి చేయాలి అన్నారు,అదే విధంగా పట్టణంలో నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాన్క్ ల



నిర్మాణం,పైపు లైన్ పనులను పూర్తి చేయాలి అన్నారు,ఈ సమావేశంలో మున్సిపల్,ఇఇయమ్.కిరణ్ ,డి.ఇలు,సత్యారావు,రమాదేవి,ఏ .ఇలుబ ండిఅనిల్,తిరుమలయ్య, ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్ ,రంజిత్ , సయ్యద్ సమ్మి ఏజెన్సీ సిబ్బంది శివ,అనిల్ కుమార్ ,జీవన్ మున్సిపల్ లైన్ మెన్ లు పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది



తుంగతుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

ప్రజా పాలనతో నే రైతు రాజ్యం సాధ్యమవుతుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావులపల్లి, ఎక్స్ రోడ్డు తండా, గొట్టిపర్తి, గానుగ బండ, తూర్పు గూడెం, తుంగతుర్తి, అన్నారం,గుడి తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దయానందం తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పదేండ్ల కాలంలో రైతులకు బిఆర్ఎస్ చేయని మేలు, పది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు.కర్షకుల కష్టసుఖాలు తెలిసిన రైతు ప్రభుత్వం మాదనీ, అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామిని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి రైతన్నల కళ్ళల్లో ఆనందం నింపిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాల్ కు ఏ గ్రేడ్ రకానికి రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతోపాటు సన్నరకాలకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్ట పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సి సీ లు రామయ్య, రమేష్, సీఎఫ్ నర్సింగ్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జమున,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ సింగ్, సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, గొట్టిపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకల వెంకన్న,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు వెంకన్న, రవీందర్, ఆయా గ్రామాల ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం

పెన్ పహాడ్, అక్టోబర్ 27 ( ప్రభాతవార్త)



శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం అందించిన మిర్యాల రామకృష్ణ. మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన మిర్యాల రామకృష్ణ అదే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి గాను సోమవారం 2 లక్షల రూపాయల భారీ విరాళాన్ని దేవాలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అయ్యప్ప ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## రైతులు దళారుల చేతులు మోసపోవద్దు

నాగారం అక్టోబర్ 27 ప్రబాతవార్త.



రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు అని తిరుమలగిరి మార్కెట్ చైర్ పర్సన్ ఎల్సోజ్ చామంతి నరేష్ అన్నారు సోమవారం మండల పరిధిలోని వర్ధమానుకోట నాగారం శాంతినగర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం షేక్ వలి షేక్ హుస్సేన్ అక్బర్ పాషా జంపాల రవి బద్రి సైదులు ఏపీఎం వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల లింగయ్య సైదులు గద్దల యాదగిరి మల్లెపాక సత్తయ్య పొదిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పక్షోత్సవాలు

మోతె అక్టోబర్27 ప్రభాతవార్త..



పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపుదలకే స్వచ్ఛత పక్షోత్స వాల లక్ష్యమని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృతా రెడ్డి, పరమేష్ అన్నారు. సోమవారం రావిపహాడ్ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణ ను శుభ్రపరిచారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి క్లీన్ ఇండియా – బ్యూటిఫుల్ ఇండియా నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపిరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎస్సై శంకరం

అక్టోబర్ 27 ప్రభాత వార్త తిప్పర్తి

తిప్పర్తి మండలం ఎస్ఐ వి శంకర్ పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా తిప్పర్తి మోడల్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతిభగల విద్యార్థులు రాసిన వారిలో మొదటి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఓపెన్ హౌస్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులని స్టేషన్ కి తీసుకోవచ్చి స్టేషన్ పరిసరాలు చూపిస్తూ స్టేషన్లో సిబ్బంది చేసే విధుల గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో గల సెట్ లో మాట్లాడిపిస్తూ క్రైమ్ వివరాలను ఆకస్మిక సందేశాలను ఎలా



తెలియజేస్తారు అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాలు

రామన్నపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో పోలీసు సిబ్బందితో పాటు పలువురు నాయకులు పట్టణంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పిస్తూ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు పోలీసు అమరవీరుల సేవల గురించి తెలియజేయాలని, వారు చేసిన త్యాగం గొప్పదని కొనియాడారు. ప్రజలకు, పోలీసులకు ఉండాల్సిన సత్సంబంధాల గురించి సీఐ ఈ సందర్భంగా వివరించారు. అనంతరం 2006లో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో నక్సలైట్లు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన హోంగార్డు ఇంజమూరు లింగస్వామి వీరమరణం పొందగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన తల్లి సూరమ్మకు పండ్లను పంపిణీ చేసి పోలీసుల ప్రగాఢ సానుభూతిని



తెలిపారు.ఆయన వెంట ఎస్సై డి .నాగరాజు సిబ్బంది ఏ .ఎస్. ఐ సురేందర్, రాంబాబు, కమలాకర్, డి .స్వామి, లింగస్వామి, కవిత, వారితో పాటు ఏం. డి అక్రమ్, గోదాసు పృథ్వీరాజ్ జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భూదాన్ పోచంపల్లి 04ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్27,ప్రభాత వార్త:



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారము కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిలి శంకర్, నాయకులు దాసర్ల జంగయ్య, దుర్గం జంగయ్య, చిల్లర జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊరి బయట వైన్స్ ఏర్పాటు చేసుకోవాలి

బీబీనగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:

ప్రజలకు ఇబ్బందులు లేకుండా వైన్ షాపులను ఊరు చివరన ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకులు పంజాల అశోక్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఇండ్ల మధ్యలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించి ఊరి చివరలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా సూచించాలని అన్నారు.

## డ్రా పద్ధతిలోవైన్స్ ల కేటాయింపు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



:యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లాలోని 82 ఏ4 మద్యంషాపులను డ్రా పద్ధతిలో కేటాయింపులు చేశారు . భువనగిరి పట్టణ శివారులోని రాయగిరిపరిధిలో గల సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో సోమవారం లాటరీ పద్ధతితో దుకాణాలను కేటాయించారు. కలెక్టర్ ఎం హనుమంతరావు సమక్షంలో ఈప్రక్రియ కొనసాగింది. జిల్లాలో నాలుగు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 82మద్యం షాపులు ఉండగా2776దరఖాస్తులువచ్చాయి. అత్యధికంగా ఎల్లం బావి వైన్ షాప్ కు 91, అరూర్ వైన్ షాప్ కు 83 దరఖాస్తులు చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు

## కర్నూలు బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అనూషకు తల్లిదండ్రుల తీరని విషాదం

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే ,ఎంపీ

గుండాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



కర్నూలు సమీపంలోని టేకూర్ వద్ద అక్టోబర్ 25న జరిగిన భయానక బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని కలచివేసింది. ఈ దుర్ఘటనలో 19 మంది సజీవదహనం అయిన ఘటన దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తకొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం అనూష రెడ్డి (22) ఒకరు.ప్రాథమికంగా మృతదేహాలు పూర్తిగా కాలిపోయిన కారణంగా గుర్తింపు సాధ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యుల రక్త నమూనాలను సేకరించి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. పరీక్ష ఫలితాలు రాగానే అనూష రెడ్డి మృతదేహాన్ని అధికారికంగా గుర్తించి బాధిత కుటుంబానికి అందజేశారు. వస్తా కొండూరు గ్రామంలో ఆమె అంత్యక్రియలు పూర్తయ్యాయి. మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం సాయంత్రం రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో పాటు ఇతర ప్రజాప్రతినిదులు పరామర్శించి ఓదార్చారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఇది ఇలా ఉంటే అనూష మృతదేహాన్ని 108 ప్రభుత్వ వాహనంలో గ్రామం అంతా కన్నీటి వాతావరణంలో మునిగిపోయింది.అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తెను ఒక క్షణంలో కోల్పోవడం తల్లిదండ్రులకు తట్టుకోలేని విషాదంగా మారింది.

## రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

మిర్యాలగూడ. అక్టోబర్ 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 2 ప్రభుత్వ చౌక ధర దుకాణాల డీలర్ల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిర్యాలగూడ మండల పరిధిలోని చింతపల్లి గ్రామ డీలర్ షాప్ కు జనరల్ అభ్యర్థి, అడవిదేవులపల్లి మండలంలోని బాల్నె పల్లి గ్రామ డీలర్ షాప్ బీసీ జనరల్ కోటాలో నియామకం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 28 నుంచి నవంబర్ 6 వతేదీ వరకు సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## చౌటుప్పల్




## నేడు మెగా రక్తదాన శిబిరం

చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాత వార్త




అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ పోలీస్ వారి ఆధ్వర్యములో ఉదయం 9 గంటలకు మెగా రక్తదానం శిబిరము నిర్వహించబడుతుందని పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. మెగా రక్తదాన శిబిరానికి యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కుమారుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు

చౌటుప్పల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన సాముల జ్యోతి చంద్రమోళి కుమారుడు సాముల అజయ్ కుమార్ (14) కనిపించకుండా పోయినట్లుగా తల్లి జ్యోతి చంద్రమోళి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజయ్ కుమార్ పాఠశాలకు వెళ్లకుండా, చదువుకోకుండా ఖాళీగా తిరిగేవాడని, ఈనెల 18వ తేదీన ఉదయం ఆమె కిరణ షాపు లో డ్యూటీ కి వెళ్ళింది, అప్పుడు ఇంట్లోనే ఉన్న అజయ్ కుమార్ ఆమె డ్యూటీ ముగించుకొని సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్లగా వాళ్ళ కొడుకు ఇంట్లో కనిపించలేదు, చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతకగా ఆమె కుమారుని ఆచూకీ లభించలేదు, ఎన్ని రోజులు వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో ఈ రోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజయ్ కుమార్ ఎత్తు 3.5, చామన ఛాయా కలదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం

పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్

భువనగిరి రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త



:పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. సమాజంలో జరుగుతున్న చైన్ స్నాచింగ్, దారి దోపిడీలపై అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు మాకెందుకులే అనుకోకుండా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండి యూనిఫాంలో లేని పోలీసుల మాదిరిగా కలిసికట్టుగా ఎదుర్కోవాలని తెలిపారు. డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు అలవాటు పడి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ బంగారు భవిష్యత్తును కోల్పోకూడదని తెలిపారు. అనంతరం రామ్ తడాఖా యూత్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అమరులైన పోలీసులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

మోతె, అక్టోబర్ 27 (ప్రభాతవార్త).

..రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. మండలంలోని రావికుంట తండా గ్రామంలో ఉర్లుగొండ ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఏగ్రేడ్ ధాన్యానికి ..2,389, బిగ్రేడ్‌కు ..2,369



మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నాలకు అదనంగా ..500 బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మిక్కిలినేని పురుషోత్తం రావు, లచ్చు నాయక్, ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక



సూర్యాపేట, అక్టోబర్ 27, (ప్రభాత వార్త):

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025 27 సంవత్స రానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్ లు,ఎస్సీ లకు 10 షాప్ లు , ఎస్ టి లకు చెందిన 3 షాప్ లురిజర్వేషన్ప్రకారం,కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలో గా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సి ఐ లు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# తుంగతుర్తి లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలు

తుంగతుర్తి, అక్టోబర్ 27, (ప్రభాతవార్తలు)

గీత వృత్తిపై ఆధారపడి దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్న గీత కార్మికుల సంక్షేమం కోసం ఖి గీతన్న బంధుఖి ప్రకటించి కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవిందు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మద్దెల నరసయ్య ఆధ్వర్యంలో జిల్లా నాలుగవ మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గీత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ... కల్లుగీత వృత్తికి అండగా నిలిచిన (కంఠ మహేశ్వరుడు) స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అమరు డు బొమ్మగాని ధర్మ బిక్షం, యన్ ఆర్ దాట్ల నాయకత్వంలో 1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణంతో గీతన్న బంధు ప్రకటించి పాటు,10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూపు సొసైటీలు చేసుకున్న వారందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని



కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడగీత కార్మికులు అందర్నీ రాజకీయ పార్టీలకతీతంగా సమీకరించేందుకు సంఘం కృషి చేసిందని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది అంజిబాబు,నూతనకల్, మద్దిరాల అధ్యక్షుడు తణుకు సైదులు గౌడ్, ఆకుల రమేష్,తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి చిర్ర నరేష్, గౌడ సంఘం నాయకులు తునికి సాయిలు, బుర్ర శ్రీనివాస్, గుండ గాని అంజయ్య, గడ్డం ఉప్పలయ్య, సూదగాని రాజయ్య, మారగాని వెంకటయ్య, వివిధ మండలాల నాయకులు కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తిరుమలగిరి అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఆయుష్మాన్ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు దాదాపుగా వందమందికి ఉచితంగా ఓపి కన్సల్టేషన్ ఉచిత షుగర్ పరీ మరియు ఫైబ్రో స్కాన్ కాలేయ సమస్యల కోసం మద్యం సేవించే వారికి ముఖ్యంగా ఉచిత బిఎండి పరీక్ష ఎముకల బలహీనత పరీక్షలు నిర్వహించి దాదాపు కోసం15,000 20,000 విలువైన ఉచిత పరీక్షలు నిర్వహించారు డాక్టర్ భిక్షపతి మాట్లాడుతూ ఇలాంటి వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్న నిరుపేద కుటుంబానికి సంబంధించిన పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని ఇదే కాకుండా మునుముందు నెలకు రెండు



నుండి నాలుగు సార్లు ఈ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఇలాంటి అవకాశాన్ని తిరుమలగిరి చుట్టుపక్కల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి

నాగారం అక్టోబర్ 27 ప్రభాతవార్త.



ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్ర బోయిన సైదులు అన్నారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మార్చి కల్లా 9000 కోట్ల పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లకు 300 కోట్ల రూపాయలను విడుదల చేయడం తో విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు తక్షణమే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు భాను వీరయ్య కిరణ్ కుమార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

నాగారం అక్టోబర్ 27 ప్రభాత వార్త.



గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న అన్నారు సోమవారం మండల పరిధిలోని ఫణిగిరికత్తపల్లి ఉచిత గాలి కుంటి వ్యాధి నివారణ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి కలిగిన పశువులలో నోటి ద్వారా చొంగ కారడం జ్వరం రావడం ఎదకు రాకపోవడం వంటి లక్షణాలను గుర్తించవచ్చు అని పేర్కొన్నారు మూడు నెలలకు పైబడిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని సూచించారు అనంతరం 36 తెల్ల పశువులకు 56 నల్ల పశువులకు టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ బి రవి ప్రసాద్ నాగారం మండలం పశువైద్యాధికారి బత్తుల రవికుమార్ జేవివో నాగరాజు ఎల్ ఎస్ ఏ మురళి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేయాలి



మోతె, అక్టోబర్ 27 ((ప్రభాతవార్త):

వికలాంగుల హక్కుల చట్టం-2016ను మోతె మండలంలో సమర్థవంతంగా అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మోతె ఎమ్మెల్సీ అజయ్ కుమార్‌కి విజ్ఞప్తి చేశారు. వికలాంగులు ఎదుర్కొంటున్న వివక్ష, దాడుల అంశాలను వివరించి, చట్టం అమలుపై చర్యలు తీసుకోవాలని కోరారు. వికలాంగుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చినా అమలు లోపిస్తున్నదని తెలిపారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 లోని సెక్షన్ 91, 92లపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా నాయకులు జిల్లపల్లి శివకృష్ణ, బొల్లం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## .పిల్లలమర్రి శివాలయాలను దర్శించుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి ధర్మారెడ్డి

.సూర్యాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలను కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి ధర్మారెడ్డి స్వామి వారిని దర్శించ ుకున్నారు. త్రికుటాలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషే కం చేసి నామేశ్వర, ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో పూజలు చేశారు. ఉసిరి చెట్టు క్రింద కార్తీక దీపాలు వెలిగించి అర్చకులకు దీపదానం చేశారు. ఆమె వెంట మాలతి, రేణుక ఉన్నారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

కనగల్ అక్టోబర్ 27, ప్రభాతవార్త:

వానా కాలం ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కనగల్ మండలం పగిడిమర్రి లోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడవడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపిఎం, సెంటర్ ఇన్చార్జ్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పదేపదే హెచ్చరించినప్పటికీ నిర్లక్ష్యం వహించినందుకుగాను పై చర్యలు తీసుకున్నారు. ధాన్యం సేకరణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. పగిడిమర్రిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సరైన స్థలంలో లేనందున తక్షణమే ఇతర ప్రదేశానికి మార్చాలని, ఇందుకుగాను అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని తహసిల్దార్ పద్మను ఆదేశించారు. మొంథా తుఫాన్ కారణంగా రానున్న



రెండు, మూడు రోజులు వర్షాలు వచ్చే సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని, ఎండ వచ్చినప్పుడు మాత్రమే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, సరైన తేమ, నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో, ఏపిఎం, తదితరులు ఉన్నారు.

# చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

ఎస్పీ శ్రీ. కె నరసింహ.

సూర్యాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిదిలో,పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

# భవిష్యత్తులో బీర్ల ఐలయ్యను మంత్రిగా చూస్తారు

### పదవి ఉన్నా, లేకున్నా ప్రజాదరణ కలిగిన వ్యక్తి
### నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికే ఆయన అడుగులు




భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:రాష్ట్ర రాజకీయాల్లో భవిష్యత్తు నాయకత్వానికి నాంది పలికేలా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆలేరు రాజకీయ వాతావరణాన్ని కదిలించాయి. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.పదవి ఉన్నా లేకున్నా, ప్రజల్లో అపార ఆదరణ కలిగిన నాయకుడు బీర్ల ఐలయ్యన ని,ఆయన చేసిన కృషి వల్ల ఆలేరు రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా మారిందన్నా రు. ఐలయ్య ఎదుగుదల అడ్డుకునే శక్తి లేదని,భవిష్యత్తులో ఆయన మంత్రిగా అవుతారని నాకు నమ్మకం ఉందన్నారు.బీర్ల ఐలయ్య రాజకీయ ప్రస్థానం సాధారణం కాదని,విద్యార్థి దశలోనే పబ్లిక్ సర్వీస్, సోషల్ యాక్టివిజం వైపు మక్కువ చూపిన ఆయన,ఆలేరు ప్రాంతంలోని వెనుకబడిన గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రహదారుల సమస్యలను స్వయంగా పరిష్కరించేందుకు కృషి చేశారన్నారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన నాటి నుంచి నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం తోడ్పడుతున్నారన్నారు. దీంతో ఆయన ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారన్నా రు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి సీనియర్ నాయకుడు బీర్ల ఐలయ్య గురించి బహిరంగంగా భవిష్యత్తులో మంత్రిఅవుతారని చెప్పడం వెనుక అనేక అర్థాలు దాగి ఉన్నాయి.పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, రాబోయే కేబినెట్ విస్తరణలో కొత్త ముఖాలను చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఐలయ్య పేరు ఆ జాబితాలో ఉండొచ్చని అంచనాలు వినిపిస్తున్నాయి.ఇది కేవలం ప్రశంస కాదు. ఇది సంకేతం. ఐలయ్య భవిష్యత్తు రాష్ట్ర రాజకీయాల్లో కీలకం అవుతుందని,ఆయనలో ప్రజానాయకత్వం, క్రమశిక్షణ, వినయం వంటి మూడు గుణాలు ఉన్నాయని,ఇవి రాష్ట్ర కేబినెట్కి అవసరమైన లక్షణాలని పలువురు మేధావులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.మంత్రి వ్యాఖ్యలు మాకు నూతన ఉత్సాహం ఇచ్చాయని,ఐలయ్య పార్టీ కోసం, ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని, ఆయనకు మంత్రి పదవి రావడం ఖాయమని కొంతమంది నియోజకవర్గ నాయకులు అభిప్రాయపడుతున్నారు.కోమటిరెడ్డి వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయ చర్చల్లో ఆలేరు హాట్టాపిక్గా మారింది.ఇప్పటికే పలు జాతీయ మీడియా ఛానెల్స్ కూడా బీర్ల ఐలయ్య కాంగ్రెస్లో రైజింగ్ స్టార్" అనే శీర్షికలతో కథనాలు ప్రసారం చేయడం ప్రారంభించాయి.పార్టీ వర్గాల ప్రకారం, ఐలయ్యకు భవిష్యత్తులో సామాజిక న్యాయం, గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమం వంటి రంగాల్లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశాలు బలంగా ఉన్నాయి.బీర్ల ఐలయ్య రాజకీయ ప్రయాణం ప్రజల హృదయాల్లో ప్రారంభమైందని ఆయన అభిమానులు చెబుతున్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ విశ్వాసానికి అధికార ముద్ర వేయడమేనని వారు భావిస్తున్నారు.రాష్ట్ర రాజకీయాల్లో వచ్చే మార్పుల దిశలో ఆలేరు ఇప్పుడు కీలక కేంద్రంగా నిలిచింది.

# పారదర్శకంగా ధాన్య కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి

నూతనకల్.. అక్టోబర్ 27 ప్రభాతవార్త...

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మార్వో శ్రీనివా సరావు తెలిపారు సోమ వారం తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ధాన్యపు కొనుగోలు ప్రక్రియ అన్ని కేంద్రాల్లో ఇన్చార్జీలు సక్రమంగా కేంద్రాలను నిర్వహించుటకు ఎంపీడీవో సునీత ఏపిఎం వెంకట్రెడ్డి వ్యవసాయ అధికారి మల్లారెడ్డి తో సమావేశం నిర్వహించి రాబోవు భారీ వర్షాల కు తగు జాగ్రత్తలు తీసుకొని ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు టోకెన్ పద్ధతి ద్వారా నిర్వహించాలని ప్రతి కొనుగోలు కేంద్రంలో రసీదులు అందుబాటులో ఉండాలని తెలిపారు ఏ ఈ ఓ లు నిర్దేశించిన టోకెన్లు ధ్రువీకరించిన రైతుల మాత్రమే కాంటాలు వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు

సూర్యాపేట టౌన్, అక్టోబర్, 27, ప్రభాతవార్త:

కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసరబాద్ లోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహశీల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండ్ రోడ్ లోని సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీసత్య సాంబశివస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వహస్తలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం, శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయ అధ్యక్ష , కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త,బ్రాహ్మణపల్లి మురళీధర్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి లింగారెడ్డి,నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, ముదిరెడ్డి ప్రభావతి, యామా విజయలక్ష్మి , మహంకాళి కవిత, బచ్చు నీరజ, దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ బట్టారం వంశీకృష్ణ శర్మ, గోమఠం రాఘవాచార్యులు,అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

.పోలీసు త్యాగాలకు గౌరవంగా నడుచుకోవాలి. .నరసింహ , ఎస్పీ .సూర్యాపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల అధ్వర్యంలో బైక్ ర్యాలీనిర్వహించడం,నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ హాజరై అధనపు ఎస్పి రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి లతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించారు, ఈ ర్యాలీ ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, పొట్టి శ్రీరాములు సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజి రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు జరిగినది. కొత్త బస్టాండ్ వద్ద పౌరులతో జై జవాన్ , జై కిసాన్, జై పోలీస్ అంటూ, పోలీసు అమరవీరుల ఆశయాలను సాధిస్తాం అని పౌరులతో కలిసి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పి నరసింహ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. ప్రతి పౌరుడు పోలీసు సమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, పోలీసు త్యాగాలకు గుర్తుగా ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు, పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారిందని వీటిని క్షేత్రస్థాయిలో నిర్మూలించడంలో పోలీసులు పౌరులు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. యువత దేశ భవిష్యత్తు అని యువత చెడు మార్గంలో వెళ్ళవద్దని గాంజాయ్ డ్రగ్స్ కు అలవాటు పడవద్దు అని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏ ర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ దీఎశ్ ప్రసన్న కుమార్, తిళి దీఎశ్ నరసింహా చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్, సీఐ లు, ఆర్ఐ నారాయణ రాజు, ఎస్సై లు, ఆర్ఎస్ఐ లు అశోక్, ఎం అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లును పరిశీలించిన ఎంపీడీవో

పెన్ పహాడ్, అక్టోబర్ 27 ( ప్రభాతవార్త)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని పెన్ పహాడ్ ఎంపీడీవో జానయ్య అన్నారు. సోమవారం మండల ంలోని దుబ్బ తండ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇం దిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు యాప్లో అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఏక స్వామి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# అర్వపల్లి, రామన్నగూడెం గ్రామంలో దొంగల హల్చల్ బంగారం చోరీ

జాజిరెడ్డిగూడెం అక్టోబర్27(ప్రభాత వార్త ) జాజిరెడ్డిగూడెం

మండలం రామన్నగూడెం, అర్వపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి నిద్రిస్తున్న ఇంటిలో దొంగలు 1గంట సమయంలో మేకల రాంబాబు ఇంటి ముందు గడియ తీసి బీరువాలో వున్న మూడు తులాల నెక్లెస్ తీసుకొని వేరే బీరువా తలుపులు పగులకొట్టడానికి ప్రయత్నించే క్రమంలో వారి భార్య కుమార్తె లేచి అరుస్తూ పట్టుకొనే క్రమంలో తప్పించుకొని పారిపోయారు. ఒక వ్యక్తి ఇంటి లోపలి రాగ ఇంకొక వ్యక్తి ఇంటి బయట బైక్ తో ఉన్నట్లుఎదురుగా వున్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. కానీ వాళ్ళు సీసీ కెమెరాలో పడకుండా చాలా జాగ్రత్త పడ్డారు. అదే రాత్రి రామన్నగూడెం గ్రామానికి చెందిన సక్కుబాయి ఇంటిలో రెండు తులాల బంగారం చోరీ జరిగింది. ఈ రెండు ఒకే బృందం చేసినట్లు అనుమానిస్తున్నారు. రాంబాబు అతని కుమార్తె వివాహం కొరకు లోన్ పెట్టుకొని బంగారు చేయించి ఇంటిలో పెట్టుకొంటే దొంగతనం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో వున్నారు. ఏ విధంగానైనా దొంగలను పట్టుకొని బంగారం రికవరీ చేయాలని పోలీస్ వారిని కోరారు